


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 106 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 22 ఆగస్టు 2025 | వెల : 4/-




## యూత్ కాంగ్రెస్ లీడర్లు మంచి టాలెంటెడ్ ఉన్నారు.. కానీ

- రాహుల్ గాంధీ అభద్రతా భావంతో ఉన్నట్లు ఉన్నారు.
- ఇది కుటుంబ అభద్రతాభావం అయి ఉండొచ్చు
- యూత్ కాంగ్రెస్ లీడర్లు మంచి టాలెంటెడ్ ఉన్నారు. కానీ వారికి మాట్లాడే అవకాశం రావడం లేదు
- ప్రధాని నరేంద్ర మోదీ




## భవిష్యత్ ఇంధనం హైడ్రోజన్

- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ
- రాబోయే కాలంలో పెట్రోల్, డీజిల్ వంటి సాంప్రదాయ ఇంధనాలను హైడ్రోజన్ భర్తీ
- రాబోయే కాలంలో రవాణా, పరిశ్రమ మొత్తం ఎలక్ట్రిక్ వాహనాలు, బయో ఇంధనం, హైడ్రోజన్‌పై ఆధారపడి ఉంటుంది
- శిలాజ ఇంధనాలపై ఆధారపడడం ఇక అంతమవుతుంది

## ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపికలో

# రేవంత్ మార్క్!

- ఒక్క దెబ్బతో ఆ విమర్శలకు చెక్
- తెలంగాణలో ఉపరాష్ట్రపతి ఎన్నిక రాజకీయ వేడి
- తెలంగాణ వ్యక్తిని ఉపరాష్ట్రపతి బరిలో నిలిపి కాంగ్రెస్ సరికొత్త చర్చకు దారితీసింది
- ఈ నిర్ణయం వెనక సీఎం రేవంత్ కీ రోల్ పోషించినట్లు తెలుస్తోంది
- ఈ ప్రకటనతో రేవంత్ రాజకీయ విమర్శలకు చెక్ పెట్టడంతో పాటు చంద్రబాబును సైతం ఇరుకున పెట్టారని విశ్లేషకులు అంటున్నారు.



హైదరాబాద్

ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక విషయంలో జాతీయ స్థాయిలో సీఎం రేవంత్ రెడ్డి తనదైన మార్క్ చూపించినట్లు తెలుస్తోంది. ఇండియా కూటమిని ఏకతాటిపైకి తీసుకువచ్చి తెలంగాణకు చెందిన జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెట్టడంలో సక్సెస్ అయ్యారని చెప్పొచ్చు. ఇప్పటికే ఎన్డీఏ కూటమికి నుంచి రాధాకృష్ణన్ నామినేషన్ దాఖలు చేశారు. గెలుపోటములతో సంబంధం లేకుండా ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి బరిలో నిలపడంలో వ్యూహాత్మకంగా వ్యవహరించినట్లు విశ్లేషకులు అంటున్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఎంపికతో సీఎం రేవంత్ రాహుల్ గాంధీతో గ్యాప్ ఉందని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టడంతో పాటు ఏపీ సీఎం చంద్రబాబును ఇరకాటంలో పెట్టినట్లు తెలుస్తోంది. గతంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి చెందిన పీవీ నరసింహా రావుకు ప్రధాని అవకాశం రావడంతో రాజకీయంగా టీడీపీకి కాంగ్రెస్ బద్ధ శత్రువు అయినప్పటికీ ఎన్టీఆర్ పీవీకి సంపూర్ణ మద్దతు ప్రకటించి తన గొప్పతనాన్ని - మిగతా3లో



## తెలంగాణ ఇచ్చిన పార్టీ

# థర్డ్ గ్రేడ్ పార్టీనా?

- తెలంగాణ ఇచ్చిన పార్టీ కూడా కాంగ్రెసే
- 'మా పార్టీ పెట్టిన ఉపరాష్ట్రపతి అభ్యర్థిని దేశం మొత్తం హర్షిస్తుంది
- సుదర్శన్ రెడ్డి సుప్రీంకోర్టు జడ్జిగా ఉంటూనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం గళం ఎత్తిన న్యాయ కోవిదుడు.
- తెలంగాణ బిడ్డను వ్యతిరేకించిన మిమ్మల్ని తెలంగాణ ప్రజలు క్షమించరు
- లక్షల కోట్ల అవినీతి చేసి ఆ డబ్బు ఉందని కళ్ళు నెత్తికెక్కి కాంగ్రెస్ పై మాట్లాడుతున్నావ్

హైదరాబాద్

భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీని థర్డ్ గ్రేడ్ పార్టీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడటం ఆయన అహంకారానికి నిదర్శమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ ఇచ్చిన పార్టీ కూడా కాంగ్రెసేనని, మీకు థర్డ్ గ్రేడ్ పార్టీలా కనిపిస్తుందా? - మిగతా3లో



# సింహం ఎప్పటికీ సింహమే

- పవర్‌ఫుల్ డైలాగ్‌తో.. పొత్తుపై విజయ్ క్లారిటీ
- వచ్చే ఏడాది జరగబోయే ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు ఉండబోదు
- ఏ కూటమికి, పార్టీకి బానిసగా ఉండాల్సిన అవసరం నాకు లేదు
- మాది స్వార్థపూరిత కూటమి కాదు.. ఆత్మగౌరవ కూటమి
- బీజేపీతో చేతులు కలిపే ప్రసక్తే లేదు.. మనుగడ కోసమే ఇతర పార్టీలు పొత్తు

# బీఆర్ఎస్ మద్దతు బీజేపీకి అవసరం లేదు



- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి.
- బీఆర్ఎస్ మద్దతు బీజేపీకి ఇవ్వాలని తాము అడగలేదు
- కొందరు నాయకులు బీఆర్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారు
- దీంతో కేంద్ర ప్రభుత్వం నైతిక విలువలను కాపాడేందుకు రాజ్యాంగ సవరణ తీసుకువస్తోంది.
- లోక్‌సభలో పెట్టిన బిల్లు వల్ల దోచుకున్న వారికి కొంత బాధ కలుగుతోంది
- కాంగ్రెస్ పార్టీకి ఎందుకు బాధ కలుగుతుందో అర్థం కావడం లేదు.
- 50వేల మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు పంపుతున్నాం
- తమిళనాడు పోర్టు నుంచి రవాణా జరుగుతుంది

ఢిల్లీ

ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతు బీజేపీకి అవసరం లేదన్నారు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి. బీఆర్ఎస్ మద్దతు బీజేపీకి ఇవ్వాలని తాము అడగలేదున్నారు. ఇదే సమయంలో పార్లమెంట్‌లో కేంద్రం తెచ్చిన మూడు బిల్లుల విషయంలో ఇండియా కూటమి వ్యవ హరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బిల్లులకు కాంగ్రెస్ ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. కొందరు నాయకులు బీఆర్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం నైతిక విలువలను కాపాడేందుకు రాజ్యాంగ సవరణ తీసుకువస్తోంది. ఇందు కోసం లోక్‌సభలో బిల్లు పెట్టాం. దీన్ని ఏకపక్షంగా తీసుకురావాలని అనుకోవడంలేదు. ఈ బిల్లుపై చర్చ జరపాలని జేపీసీకి పంపాం. లోక్‌సభలో పెట్టిన బిల్లు వల్ల దోచుకున్న వారికి కొంత బాధ కలుగుతోంది. కాంగ్రెస్ పార్టీకి ఎందుకు బాధ కలుగుతుందో అర్థం కావడం లేదు. భవిష్యత్తులో జరిగే 3 రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోరంగా ఓటమి - మిగతా3లో



## మన రాకెట్‌లో.. మన వ్యోమగామి..

- త్వరలో అంతరిక్షంలోకి వెళ్తాడు
- ఆస్ట్రోనాట్ శుభాంశు శుక్లా
- అంతరిక్ష కేంద్ర అనుభవం వెలకట్టలేనిది
- క్రూ డ్రాగన్ క్యాప్సూల్‌లో వ్యోమగాములు ఉన్నట్లు వెల్లడి
- అంతరిక్షానికి మనుషులను తీసుకెళ్లే నౌకల్లో ఇదొకటి

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లు..

# విచారణ వాయిదా

- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదు నోటీసులు సరైన విధానంలో ఇవ్వలేదు
- స్పష్టంగా కనపడేలా ఉన్న కాపీలు సమర్పిస్తే తర్వాత విచారిస్తాం



కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు శుక్రవారానికి వాయిదా వేసింది. కేసీఆర్ తరపున సుప్రీంకోర్టు లాయర్ - మిగతా3లో

## యూరియాను కనీసం చూడని నేతలూ విమర్శిస్తున్నారు



- గోదావరి వరదలపై అప్రమత్తంగా ఉండాలి
- "రాష్ట్రానికి ఆగస్టు వాటా యూరియా ఇవ్వాలి
- అత్యవసరాన్ని గుర్తించి త్వరగా ఇవ్వాలి
- పెద్దపెద్ద మాటలు మాట్లాడి అభాసుపాలు కావద్దు.
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

# సింహం ఎప్పటికీ సింహమే.

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోటీలో పొత్తు అంశంపై తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ మరోసారి క్లారిటీ ఇచ్చారు. వచ్చే ఏడాది జరగబోయే ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు ఉండబోదని.. టీవీకే సింగిల్‌గానే బరిలోకి దిగుతుందని స్పష్టం చేశారాయన. గురువారం సాయంత్రం మధురై పరపతిలో జరిగిన మానాడు వేదికగా.. నాలుగు లక్షల మంది అభిమానులు,పార్టీ కార్యకర్తల కోలాహలం నడుమ విజయ్ ప్రసంగించారు. టీవీకే భావజాల శత్రువు బీజేపీ రాజకీయ విరోధి డీఎంకే ఇందులో.. ఏ కూటమికి, పార్టీకి బానిసగా ఉండాల్సిన అవసరం నాకు లేదు. మాది స్వార్థపూరిత కూటమి కాదు. ఆత్మగౌరవ కూటమి. వచ్చే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేకు, తమ పార్టీ కి మధ్యే ప్రధాన పోటీ ఉంటుందన్నారు. బీజేపీతో చేతులు కలిపే ప్రసక్తే లేదు. మనుగడ కోసమే ఇతర పార్టీలు పొత్తు పెట్టుకుంటున్నాయి. ఆరెస్సెస్ ముందు మనం ఎందుకు తలవంచాలి?. తమిళ అస్తిత్వాన్ని ప్రతిపక్షాలు తగ్గిస్తున్నాయి. కులం కాదు.. మతం కాదు.. తమిళుడికే టీవీకే తరఫున ప్రాధాన్యం ఇస్తాం. కచ్చతీవులకు శ్రీలంక నుంచి స్వేచ్ఛ కల్పిస్తాం. తమిళ జాలర్లకు అప్పగిస్తాం. నీట్ రద్దు కోసం పోరాటం చేస్తాం.



రాష్ట్ర సీఎం ఎంకే స్టాలిన్ ఢిల్లీలో రహస్య సమావేశాలు జరుపుతున్నారు. ఆయన పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. టీవీకే తరఫున రాష్ట్రంలో ప్రతి ఇంటి తలుపును తడతామన్నారు. తనను ఎంత విమర్శిస్తే అంత ఎదుగుతానని వ్యాఖ్యానించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విప్లవం సృష్టిస్తామన్నారు. ఈ క్రమంలో.. తాను మధురై ఈస్ట్ నుంచి పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. అడవిలో సింహం అనేది ప్రత్యేకమైంది. అది గర్జిస్తే.. ఎనిమిది కిలోమీటర్ల దాకా వినిపిస్తుంది. అలాంటి సింహమే వేటాడేది. అడవిలో గుంటనక్కలెన్నో ఉంటాయి. కానీ, సింహం ఒక్కటే ఉంటుంది. అదే అడవికి రారాజు. సింహం ఎప్పటికీ సింహమే. ఇదే మన డిక్లరేషన్ అని సింగిల్ పోటీని మరోసారి విజయ్ ధృవీకరించారు. నా ప్రజా జీవితంలోకి వచ్చిన తర్వాత చాలా విమర్శలు వచ్చాయి. కానీ నేనేంటో మీకు బాగా తెలుసు. నేను వాటిని సీరియస్‌గా తీసుకోను. నేను తమిళనాడు ప్రజల మాట మాత్రమే వింటాను. చిన్న నవ్వుతో విమర్శలను పక్కన పెడతాను. మా స్వరం ఆపలేని స్వరం.. మా శక్తి ఆపలేని శక్తి. రాజకీయాల్లోకి రాక ముందు.. నేను రాజకీయాలకు రాలేనన్నారు. పార్టీ స్థాపించినప్పుడు, అది సరిపోదు, ప్రజలు ఓటు వేయరని అన్నారని విజయ్ గుర్తు చేసుకున్నారు. మదురైకి వచ్చినప్పుడు నాకు అలంగానల్లూరు జల్లికట్టు, మదురై మీనాక్షి అమ్మన్ గుర్తుకొస్తారు. ఈ గడ్డకు చెందిన కెప్టెన్ విజయకాంత్‌తో అనేక అనుభవాలు నాకున్నాయి. 1967, 1977 ఎన్నికల ఫలితాలు 2026లో పునరావృతం అవుతాయి. టీవీకే ఆ చరిత్రను తిరిగి రాస్తుంది అని విజయ్ ధీమా వ్యక్తం చేశారు.

# మన రాకెట్‌లో.. మన వ్యోమగామి

**న్యూఢిల్లీ:** ఆస్ట్రోనాట్ శుభాంశు శుక్లా ఇండియాలో టూర్ చేస్తున్న విషయం తెలిసిందే. అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు వెళ్లిన వచ్చిన ఆయన.. ఇవాళ ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. రాబోయే రోజుల్లో మనదేశ వ్యోమనౌకలో, మన దేశ రాకెట్ ద్వారా.. మన దేశ వ్యోమగామి.. అంతరిక్షంలోకి వెళ్లనున్నట్లు శుక్లా ఆశాభావం వ్యక్తం చేశారు. అంతరిక్ష కేంద్ర అనుభవం వెలకట్టలేనిదని, అక్కడ ఎంతో నేర్చుకున్నట్లు ఆయన చెప్పారు. అంతరిక్షం నుంచి భారత్ అద్భుతంగా కనిపిస్తున్నదన్నారు. 1984లో ఆస్ట్రోనాట్ రాకేశ్ శర్మ చెప్పినట్లు సారే జహాసే అచ్ఛా అన్న రీతిలోనే ఇండియా ఇప్పటికీ ఉన్నట్లు శుక్లా తెలిపారు.

ఆక్సియం-4 మిషన్‌కు చెందిన ఫాల్కన్9 రాకెట్‌లో ప్రయాణించినట్లు శుభాంశు శుక్లా చెప్పారు. క్రూ డ్రాగన్ క్యాప్సూల్‌లో వ్యోమగాములు ఉన్నట్లు వెల్లడించారు. అంతరిక్షానికి మనుషులను తీసుకెళ్లే నౌకల్లో ఇదొకటి అని తెలిపారు. ఈ మిషన్‌లో తాను మిషన్ పైలట్‌గా చేసినట్లు చెప్పారు. క్రూ డ్రాగన్ క్యాప్సూల్‌లో మొత్తం నాలుగు సీట్లు ఉంటాయన్నారు. మిషన్‌కు పైలట్ కావడం వల్ల.. కమాండర్‌తో పని చేయాల్సి ఉంటుందని, ఆ తర్వాత క్రూ డ్రాగన్ సిస్టమ్స్‌తో ఇంటరాక్ట్ కావాల్సి ఉంటుందన్నారు. భారతీయ పరిశోధకులు అభివృద్ధి చేసిన ప్రయోగాలను అక్కడ పర్ఫార్మ్ చేయాల్సి వచ్చిందన్నారు. స్టెమ్ డెమోలు, ఫోటోలు తీయడం, వీడియోలు తీయడం కూడా చేసినట్లు తెలిపారు. శిక్షణ పొందిన దాని కన్నా ఎక్కువగా మానవ అంతరిక్ష మిషన్‌ను హ్యాండిల్ చేయాల్సి వస్తుందన్నారు. ఆ



మిషన్‌లో భాగం కావడం వల్ల వచ్చే జ్ఞానం వెలకట్టలేనిదన్నారు. గత కొంత కాలం సేకరిస్తున్న సమాచారం .. మన దేశం చేపట్టే అంతరిక్ష ప్రయోగాలకు ఉపయుక్తంగా ఉంటుందని శుక్లా పేర్కొన్నారు. గగన్‌యాన్‌తో పాటు భారతీయ అంతరిక్ష కేంద్రం ప్రాజెక్టులో తన అభవనం కీలకం కానున్నట్లు చెప్పారు.తొందరలోనే మన క్యాప్సూల్ నుంచి మన రాకెట్ ద్వారా మన దేశ వ్యోమగామి అంతరిక్షం వెళ్తారన్నారు. గ్రౌండ్‌లో పనిచేసిన అనుభం చాలా భిన్నంగా ఉంటుందన్నారు. అంతరిక్ష ప్రయాణ సమయంలో మానవ శరీరం చాలా మార్పులకు లోనవుతుందన్నారు. 20 రోజుల పాటు అంతరిక్షంలో ఉంటే, అప్పుడు శరీరాన్ని ఎలా గురుత్వాకర్షణలో ఉంచాలన్న విషయాన్ని మరిచిపోతుందన్నారు.

# కొంప ముంచింది ఆ ఇద్దరే..
# 30 రోజులు జైల్లో ఉంటే నేతల పదవి ఊస్టింగ్..


**న్యూఢిల్లీ:** తీవ్ర నేరారోపణలు ఎదుర్కొంటూ ఏకధాటిగా 30 రోజులుగా కస్టడీలో గడుపుతున్న ప్రధానమంత్రి, ముఖ్య మంత్రి, కేంద్ర రాష్ట్రమంత్రులను పదవి నుంచి తొలగించేలా కేంద్రం మూడు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టింది. కేంద్రం ఈ వివాదాస్పద బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టేందుకు ఇద్దరు నేతలు కారణమని తెలుస్తోంది. ఇంతకీ ఎవరా ఇద్దరు? వాళ్లు ఏం నేరం చేశారు. గతేడాది ఢిల్లీ సీఎంగా ఉన్న అరవింద్ కేజ్రీవాల్ మద్యం పాలసీ కేసులో జైలు శిక్షను అనుభవించారు. జైలు నుంచి పరిపాలన కొనసాగించారు. ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. ఎన్నికల్లో ఓటమి సంగతి అటుంచితే.. లిక్కర్ కేసులో అరెస్టయిన కేజ్రీవాల్ రాజీనామా చేయకపోవడంతో,తీవ్రమైన నేరాలకు పాల్పడి నెలకు పైగా జైలు శిక్ష అనుభవిస్తున్న ప్రజాప్రతినిధుల్ని పదవుల్ని తొలగించేలా కేంద్రం చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయించిందని ప్రభుత్వ ఉన్నత వర్గాలు తెలిపాయి. మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్ గతేడాది జూన్‌లో అరెస్టయ్యారు.జూన్ నుంచి సెప్టెంబర్ వరకు జైలు శిక్షను అనుభవించారు. జైలు శిక్షను అనుభవించే సమయం లో సీఎం పదవికి రాజీనామా చేయలేదు.ఆ సమయంలో ఈ చట్టాన్ని అమలు చేయాలని కేంద్రం భావించింది. కానీ ఆ



సమయంలో చట్టాన్ని ప్రవేశపెడితే ప్రతిపక్షాలపై కేంద్రం ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతోందని అపవాదు వస్తుందనే ఉద్దేశ్యంతో వేచి చూసి ధోరణిని అవలంభించింది. కొంత కాలం తర్వాత జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓడిపోవడంతో వివాదాస్పద చట్టం మరుగున పడింది. మళ్లీ ఇన్నాళ్లకు అదే చట్టాన్ని అమలు చేసేలా లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టింది కేంద్రం కేంద్రం ఈ చట్టాన్ని అమలు చేసేందుకు ప్రేరేపించిన మరో కేసు తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీ కేసు. డీఎంకే పార్టీలో నాలుగు సార్లు సెంథిల్ బాలాజీ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. తమిళనాడు మాజీ రవాణాశాఖ మంత్రి, ఉద్యోగాల పేరుతో లంచాలు తీసుకున్నారన్న ఆరోపణలపై ఈడీ కేసు నమోదు చేసింది. 2023లో ఆయనను అరెస్ట్ చేసింది. దాదాపు 14 నెలలు జైల్లో ఉన్న తర్వాత 2024 సెప్టెంబర్ 26న బెయిల్ మంజూరైంది. సెంథిల్ బాలాజీ అరెస్టయి జైలు శిక్షను అనుభవిస్తున్న సమయంలో ఎలాంటి శాఖ లేకపోయినా మంత్రిగా కొనసాగారు. ఇదే విషయంలో మద్రాస్ హైకోర్టు బాలాజీపై తీవ్ర విమర్శలు చేసింది. శాఖ లేకుండా మంత్రిగా కొనసాగడం అంటే రాజ్యాంగాన్ని అపహాస్యం చేసినట్లే అవుతుందని వ్యాఖ్యానించింది. ఆ తర్వాత న్యాయపరమైన చిక్కులు ఉత్పన్నం కావడంతో తన పదవికి రాజీనామా చేశారు. బెయిల్ తర్వాత అన్నాడీఎంకేలో చేరి సెంథిల్ బాలాజీ మళ్లీ మంత్రిగా బాధ్యతలు చేపట్టడంపై సుప్రీం కోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. బెయిల్ ఇచ్చిన మరుసటి రోజు మీరు మంత్రిగా ప్రమాణం చేశారు. ఇప్పుడు సీనియర్ కేబినెట్ మంత్రిగా ఉన్నారు. సాక్షులు ప్రభావితం అవుతారనే అభిప్రాయం రావచ్చు'అని కోర్టు వ్యాఖ్యానించింది. ఇలా తప్పులు చేసి 30రోజుల పాటు జైలు శిక్షను అనుభవించిన నేతల పదవులు కోల్పోయేలా బిల్లును ప్రవేశపెట్టేందుకు కేంద్రం కసరత్తు చేసినట్లు సమాచారం.

# లోక్‌సభ నిరవధిక వాయిదా.. ప్రతిపక్ష నేతలపై స్పీకర్ ఫైర్

**ఢిల్లీ:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా లోక్‌సభ నిరవధిక వాయిదా పడింది. సమావేశాల్లో భాగంగా 21 రోజుల పాటు జరిగిన లోక్‌సభ నేడు నిరవధికంగా వాయిదా పడింది. ఈ సందర్భంగా విపక్షాల తీరుపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఎక్కువ శాతం నిరసనలతోనే సభ గడిచింది. బీహార్‌లో చేపట్టిన ఓట్ల సవరణ ప్రక్రియపై చర్చ చేపట్టాలని విపక్షాలు ముందు నుంచి డిమాండ్ చేస్తున్నాయి. కానీ, ఆ అంశంపై ఇచ్చిన వాయిదా తీర్మానాలను ప్రభుత్వం మాత్రం పక్కన పెట్టేసింది. జాబితా నుంచి 65 లక్షల ఓటర్ల తొలగింపుపై చర్చ చేపట్టాలని వర్షాకాల సమావేశాలు ప్రారంభం నుంచి విపక్షాలు డిమాండ్ చేశాయి. నేడు లోక్‌సభకు ప్రధాని మోదీ వచ్చారు. కానీ విపక్షాలు మాత్రం తమ పట్టువీడలేదు. విపక్షాల తీరుతో విసుగెత్తిన స్పీకర్ ఓం బిర్లా .. సభను నిరవధికంగా వాయిదా వేశారు. విపక్షాల వల్లే ఈసారి సభ సరిగా జరగలేదని ఆయన అన్నారు. ఇక రాజ్యసభ ఇవాళ మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడింది. ఈ సమావేశాల్లో కేంద్రం ప్రవేశపెట్టిన 14 బిల్లుల్లో 12 బిల్లులకు లోకసభ ఆమోదం తెలిపింది. ఆపరేషన్ సిందూర్‌పై అత్యధికంగా 37 గంటలపాటు జూలై 28, 29 తేదీల్లో ప్రత్యేక చర్చ నడిచింది. ఆగస్టు 18న భారత అంతరిక్ష కార్యక్రమ విజయాలపై కూడా ప్రత్యేక చర్చ మొదలైనా ప్రతిపక్ష ఎంపీల నిరసనల కారణంగా చర్చ పూర్తికాలేదు. ఈ సమావేశాల్లో చర్చించాల్సిన జాబితాలో 419 ప్రశ్నలు ఉన్నా,



కేవలం 55 ప్రశ్నలపై మాత్రమే చర్చ జరిగింది.

## యూత్ కాంగ్రెస్ లీడర్లు మంచి టాలెంటెడ్ ఉన్నారు.. కానీ



న్యూఢిల్లీ: కొంతకాలంగా ఓట్ చోరీ అంశంపై అటు ఈసీనీ, ఇటు కేంద్రాన్ని విమర్శిస్తున్న ఏఐసీసీ నేత రాహుల్ గాంధీలో అభద్రతా భావంతో కొట్టుమిట్టాడుతున్నారని ప్రధాని నరేంద్ర మోదీ చురకలంటించినట్లు తెలుస్తోంది. గురువారం పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా టీ బ్రేక్‌లో ఎన్డీఏ నేతలతో మోదీ ఈ మేరకు వ్యాఖ్యానించారు. 'కాంగ్రెస్‌లో యువత టాలెంట్‌కు కొదవలేదు. చాలామంది యువ కాంగ్రెస్ నాయకుల్లో మంచి టాలెంట్ ఉంది. యూత్ కాంగ్రెస్ లీడర్లు మంచి టాలెంటెడ్ ఉన్నారు. కానీ వారికి మాట్లాడే అవకాశం రావడం లేదు. దాన్ని రాహుల్ గాంధీనే కల్పించడం లేదు. రాహుల్ గాంధీ అభద్రతా భావంతో ఉన్నట్లు ఉన్నారు. ఇది " కుటుంబ అభద్రతాభావం" అయి ఉండొచ్చు' అని ఎన్డీఏ నేతలతో మోదీ వ్యాఖ్యానించినట్లు సమాచారం. కాగా, పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా లోక్‌సభ నిరవధిక వాయిదా పడింది. సమావేశాల్లో భాగంగా 21 రోజుల పాటు జరిగిన లోక్‌సభ నేడు నిరవధికంగా వాయిదా పడింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఎక్కువ శాతం నిరసనలతోనే సభ గడిచింది. బీహార్‌లో చేపట్టిన ఓట్ల సవరణ ప్రక్రియపై చర్చ చేపట్టాలని విపక్షాలు ముందు నుంచి డిమాండ్ చేస్తున్నాయి. కానీ, ఆ అంశంపై ఇచ్చిన వాయిదా తీర్మానాలను ప్రభుత్వం మాత్రం పక్కన పెట్టేసింది. జాబితా నుంచి 65 లక్షల ఓటర్ల తొలగింపుపై చర్చ చేపట్టాలని వర్షాకాల సమావేశాలు ప్రారంభం నుంచి విపక్షాలు డిమాండ్ చేశాయి. నేడు లోక్‌సభకు ప్రధాని మోదీ వచ్చారు. కానీ విపక్షాలు మాత్రం తమ పట్టువీడలేదు. విపక్షాల తీరుతో విసుగెత్తిన స్పీకర్ ఓం బిర్లా .. సభను నిరవధికంగా వాయిదా వేశారు.

## భవిష్యత్ ఇంధనం హైడ్రోజన్



భవిష్యత్ ఇంధనం హైడ్రోజన్ అని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. రాబోయే కాలంలో పెట్రోల్, డీజిల్ వంటి సాంప్రదాయ ఇంధనాలను హైడ్రోజన్ భర్తీ చేస్తుందని తెలిపారు. రాబోయే కాలంలో రవాణా, పరిశ్రమ మొత్తం ఎలక్ట్రిక్ వాహనాలు, బయో ఇంధనం, హైడ్రోజన్‌పై ఆధారపడి ఉంటుందని గడ్కరీ వివరించారు. హైడ్రోజన్ రోడ్డు రవాణాకు మాత్రమే పరిమితం కాకుండా రైల్వే, విమానయాన రంగంలో ఉపయోగించనున్నట్లు చెప్పారు. రైళ్లు హైడ్రోజన్‌తో నడుస్తాయని.. విమానాలు హైడ్రోజన్‌తోనే ఎగురుతాయన్నారు. శిలాజ ఇంధనాలపై ఆధారపడడం ఇక అంతమవుతుందన్నారు. భారతదేశం ఇటీవల జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆటోమేకర్‌గా అవతరించింది. అమెరికా ఆటో పరిశ్రమ విలువ దాదాపు రూ.78 లక్షల కోట్లు, చైనా విలువ రూ.49 లక్షల కోట్లు. భారతదేశం విలువ రూ.22 లక్షల కోట్లు అని గడ్కరీ చెప్పారు. కొద్దిరోజుల కిందట మెర్సిడెస్ గ్లోబల్ చైర్మన్ కంపెనీ భారతదేశంలో ఎలక్ట్రిక్ మెర్సిడెస్ కార్లను తయారు చేస్తుందని తనతో చెప్పారని ఆయన అన్నారు. విద్యుత్, బయో ఇంధనం, హైడ్రోజన్ టెక్నాలజీని పెద్ద ఎత్తున అవలంబిస్తే, భారతదేశం కార్బన్ న్యూట్రాలిటీ వైపు వేగంగా అడుగులు వేయడమే కాకుండా ఉద్యోగాలను సృష్టించడం, పర్యావరణాన్ని కాపాడడం, అభివృద్ధిని వేగవంతం చేస్తుందని గడ్కరీ చెప్పారు. నేడు హైడ్రోజన్ ధర కిలోకు 5-6 డాలర్లు ఉందని గడ్కరీ చెప్పారు. కానీ, దాన్ని కిలోకు డాలర్‌కు తగ్గిస్తే భారతదేశం చమురు ఉత్పత్తి చేసే దేశాల హోదాను కూడా సాధించగలదన్నారు. దాంతో భారతదేశాన్ని ఇంధన దిగుమతి చేసుకునే దేశం నుంచి ఇంధన ఎగుమతి చేసే దేశంగా మార్చవచ్చన్నారు. హైడ్రోజన్‌ను స్వీకరించడంలో అతిపెద్ద సమస్య ఫిల్లింగ్ స్టేషన్లు, సరఫరా వ్యవస్థలను సిద్ధం చేయడమేనన్నారు. ఈ రంగాల్లో వెంటనే, పెద్ద ఎత్తున పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

## భర్తపై ఆధారపడనని భార్య చెప్పొద్దు : సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ:** పెళ్లి అంటే ఒక్కటిగా కలిసి జీవించడం అని, ఒకరిమీద ఒకరు ఆధారపడకుండా.. వ్యక్తిగతంగా జీవించడం కాదు అని సుప్రీంకోర్టు పేర్కొన్నది. వేర్వేరుగా జీవిస్తున్న భార్యాభర్తల కేసులో ఇవాళ సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పెళ్లి చేసుకున్న జంట.. భాగస్వామి మీద ఆధారపడకుండా, వ్యక్తిగతంగా ఉంటానని చెప్పడం సరికాదు అని కోర్టు తెలిపింది. ఒకవేళ ఎవరైనా వ్యక్తిగతంగా జీవించాలనుకుంటే, అప్పుడు వాళ్లు వైవాహిక బంధంలోకి వెళ్లకూడదని సుప్రీం ధర్మాసనం తెలిపింది. జస్టిస్ బీవీ నాగరత్న, ఆర్ మహాదేవన్‌తో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. వివాహ బంధం కొనసాగుతున్న సమయంలోనే.. వ్యక్తిగతంగా జీవిస్తామని.. భార్య కానీ, భర్త కానీ చెప్పడం కుదరదు అని కోర్టు చెప్పింది. ఈ విషయంలో కోర్టు చాలా స్పష్టంగా ఉందని, పెళ్లి అంటే కలిసి జీవించడం అని ధర్మాసనం అభిప్రాయపడింది. పెళ్లి అంటే ఇద్దరు వ్యక్తులు, రెండు ఆత్మలు ఏకం కావడం అని, మీరెలా వ్యక్తిగతంగా ఉండగలరని కోర్టు ప్రశ్నించింది. పెళ్లి చేసుకున్న జంట.. వ్యక్తిగతంగా జీవిస్తానని చెప్పడం అసాధ్యమని కోర్టు పేర్కొన్నది. ఒకవేళ ఆ జంట ఒక్కటైతే, మేం సంతోషంగా ఉంటామని, ఎందుకంటే వాళ్ల పిల్లలు ఇంకా చిన్నవయసులోనే ఉన్నారని కోర్టు చెప్పింది. గూడు చెదిరిన ఇంట్లో ఎలా ఆ పిల్లలు ఉంటారని, దీంట్లో వాళ్ల తప్పు ఏంటని కోర్టు ప్రశ్నించింది. ఇద్దరూ తమ మధ్య ఉన్న విబేధాలను పరిష్కరించుకోవాలని కోర్టు సూచించింది. ప్రతి భార్యాభర్తల మధ్య ఏదో ఒక రకమైన వివాదం ఉంటుందని కోర్టు అభిప్రాయపడింది. హైదరాబాద్‌కు చెందిన ఓ మహిళ దాఖలు చేసిన పిటీషన్‌పై ఇవాళ సుప్రీంలో విచారణ జరిగింది. భర్త సింగపూర్‌లో ఉంటున్నాడు. ఆ జంటకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే సింగపూర్ వెళ్లేందుకు భార్య ఇష్టపడం లేదు. సింగపూర్‌లో తన భర్త ప్రవర్తన సరిగా లేదని ఆమె కోర్టుకు చెప్పింది. ఆ సమయంలో కోర్టు ఆమెను కొన్ని ప్రశ్నలు వేసింది. పిల్లల పేరిట కొంత అమౌంట్ డిపాజిట్ చేయాలని భర్తకు కోర్టు సూచన చేయగా, అయితే తాను ఎవరిపై ఆధారపడడానికి ఇష్టంగా లేనట్లు భార్య చెప్పింది. ఆ సమయంలో జస్టిస్ నాగరత్న స్పందిస్తూ మీరలా మాట్లాడకూడదని, ఒకసారి పెళ్లి అయితే, మీరు భావోద్వేగంగా, మరే రీతిలో అయినా భర్తపై ఆధారపడుతారని, ఆర్థికంగా కాకపోవచ్చు అని అన్నారు. నేను ఎవరి మీద ఆధారపడను అని చెప్పవద్దు అని, అలాంటప్పుడు ఎందుకు పెళ్లి చేసుకున్నారని జస్టిస్ నాగరత్న అడిగారు. నేను పాత కాలం మనిషినే కావొచ్చు, కానీ భర్తపై ఆధారపడను అని ఏ భార్య కూడా చెప్పవద్దు అని అన్నారు. మీరంతా చదువుకున్నవాళ్లు, సమస్యను మీరే పరిష్కరించుకోవాలని జస్టిస్ తెలిపారు.

# బీఆర్ఎస్ మద్దతు బీజేపీకి అవసరం లేదు

-మొదటిపేజీ తరువాయి

చెందుతుంది. లోక్‌సభలో నిన్న కాంగ్రెస్ కూటమి తీరు దుర్మార్గం. తీవ్రమైన నేరాలపై అరెస్ట్ అయితే ప్రధాని, సీఎం, మంత్రులు పదవీచ్యుతులయ్యే విధంగా బిల్లు తెచ్చాం. రాజకీయాలతో సంబంధం లేని బిల్లు ఇది. కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లుకు ఎందుకు భయపడుతోంది. గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకొన్నట్లు కాంగ్రెస్ పరిస్థితి ఉంది. కోర్టు తీర్పు తర్వాతే అమిత్ షా ఎన్నికల్లో పోటీ చేశారు. నైతిక విలువలు కట్టుబడి నాడు అమిత్ షా రాజీనామా చేశారు. ఆరోపణలు వచ్చినప్పుడు స్వచ్ఛందంగా పదవి నుంచి తొలగి పోవాలి. జేపీసీ ముందు అగ్ని పరీక్ష జరగాలి. ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరవింద్ కేజ్రీవాల్ ఆరు నెలలుగా పైగా జైలులో ఉన్నప్పుడు అక్కడే అధికారులతో రివ్యూ మీటింగ్‌లు



పెట్టారని విమర్శించారు. జైలు నుంచే పాలన చేసి.. ప్రభుత్వ యంత్రాంగాన్ని భ్రష్టు పట్టించారన్నారు. తమిళనాడులో మంత్రి సెంథిల్ బాలాజీ జైలు కెళ్లినా రాజీనామా చేయలేదని తెలిపారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ మద్దతుపై మాట్లాడుతూ.. ఉపరాష్ట్రపతి ఎన్నికలో మాకు బీఆర్ఎస్ మద్దతు అవసరం లేదు. వాళ్ళ మద్దతు ఎవరు అడిగారు. మేం అడగలేదు. 50వేల మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు పంపుతున్నాం. తమిళనాడు పోర్టు నుంచి రవాణా జరుగుతుంది. ఇఫ్కో నుంచి 15 వేల మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు వస్తుంది. తెలంగాణలో యూరియా లేదు అని మంత్రుల ప్రకటన వల్లే చాలా మంది స్టాక్ పెట్టుకున్నారు. ఈ సమస్యకు మంత్రుల ప్రకటనలే కారణం. దిగుమతుల సమస్యల వల్ల యూరియా కొంత ఆలస్యం జరిగింది' అని చెప్పుకొచ్చారు.

# యూరియాను కనీసం చూడని నేతలూ విమర్శిస్తున్నారు

**హైదరాబాద్:** మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, యూరియా సరఫరాపై సమీక్షించారు. గోదావరి వరదలపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారులను ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడారు. భద్రాచలం వద్ద గోదావరి మూడో ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరుకుంటుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. "రాష్ట్రానికి ఆగస్టు వాటా యూరియా ఇవ్వాలి. అత్యవసరాన్ని గుర్తించి త్వరగా ఇవ్వాలి. యూరియాను కనీసం చూడని నేతలు కూడా విమర్శలు చేస్తున్నారు. పెద్దపెద్ద మాటలు మాట్లాడి అభాసుపాలు కావద్దు. నన్ను విమర్శించే వారు కేంద్రమంత్రి నడ్డాను అడగవచ్చు. యూరియా సరఫరాపై అన్ని లెక్కలు



ఇస్తున్నాను. రామచందర్‌రావు అంటే నాకు గౌరవం. అబద్ధాలు చెప్పి భాజపాను బాగు చేయాలంటే సాధ్యం కాదు. రైతులపై రాజకీయాలు చేసి పార్టీని పెంచుకోలేరు. వాస్తవాలను రామచందర్‌రావు ఒప్పుకోవాలి. యూరియాపై ఎప్పటికప్పుడు లెక్కలు కేంద్రానికి పంపుతున్నాం. నిన్నగాక మొన్న వచ్చిన రామచందర్‌రావు విమర్శలు సరికావు. శవాలపై పేలాలు ఏరుకునేలా భాజపా వ్యవహారం ఉంది. యూరియాపై భాజపా అసత్య ప్రచారం మానుకోవాలి. రామచందర్‌రావుకు పలుకుబడి ఉంటే యూరియా తెప్పించాలి. ఆయనకు అంత పలుకుబడి ఉందని నేను అనుకోను. దేశవ్యాప్తంగా యూరియా సమస్య ఉంది. యూరియాను దాచుకొని మేం ఏం చేసుకుంటాం? పదేపదే విమర్శలు సరికాదు. బాధ్యత గల పదవిలో ఉన్నప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలి. యూరియాపై కేంద్ర మంత్రుతు బండి సంజయ్, కిషన్‌రెడ్డితో వ్యక్తిగతంగా మాట్లాడా. కేంద్రాన్ని ఒప్పించి రామచందర్‌రావు.. యూరియా తెప్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం తరపున చేయాల్సిందంతా చేస్తున్నాం. కేంద్రం కూడా సహకరించాలి." అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

# రంగంలోకి విద్యుత్ శాఖ

**హైదరాబాద్ :** పండగపూట హైదరాబాద్ మహా నగరంలోని జీహెచ్ఎంసీ పరిధిలో వరుస విషాదాలు చోటు చేసుకుంటు న్నాయి. కేవలం 2 రోజుల్లోనే కరెంట్ షాక్‌తో ఏకంగా 8 మంది మృత్యువాత పడ్డారు. మరొకరు ఆస్పత్రిలో ప్రాణాలతో పోరాడుతున్నారు. కృష్ణాష్టమి రోజున అంటే ఆదివారం రాత్రి రామంతాపూర్‌లోని గోఖుల్‌నగర్‌లో శ్రీకృష్ణుని రథోత్సవం కార్యక్రమంలో విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే ఐదుగురు మృతి చెందారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందడంతో రామంతాపూర్ ఘటనలో మృతుల సంఖ్య ఆరుకు చేరింది. ఇక మంగళవారం చాంద్రాయణగుట్ట బండ్లగూడలో కరెంట్ షాక్‌తో ధోని (21), వికాస్ (20) మరణించారు. 22 అడుగుల వినాయకుడి విగ్రహాన్ని చంద్రాయణగుట్ట నుంచి పురానాపుల్‌కు తీసుకొని వెళ్తుండగా కరెంట్ వైర్లు తగిలాయి. వాటిని కర్రతో పక్కకు లేపుతున్న క్రమంలో విద్యుత్ షాక్ తగిలి ఇద్దరు మరణించారు. మరో ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. ఇక అంబర్‌పేటలో వినాయకుడి మండపానికి పందిరి వేస్తుండగా కరెంట్ తీగలను కట్టెతో పైకి లేపుతుండగా షాక్ తగిలి రామ్ చరణ్ అనే వ్యక్తి కందపడి పోయాడు. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఇలా వరుసగా రెండు రోజుల్లో మూడు విద్యుత్ షాక్ ఘటనల్లో 8 మంది మృత్యువాత పడటంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలో విద్యుత్ శాఖ అధికారుల్లో చలనం వచ్చినట్లు కనిపిస్తుంది. రామాంతాపూర్, పాతబస్తీ బండ్లగూడలో జరిగిన విద్యుత్ ప్రమాదాలపై విద్యుత్ శాఖ అధికారులు దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. భారీ వర్షాల నేపథ్యంలో ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాల వద్దకు వెళ్ల వద్దని విద్యుత్ శాఖ అధికారులు ప్రజలకు సూచించారు. వర్షాలు పడే సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా జీహెచ్ఎంసీ పరిధిలోని వివిధ డివిజన్‌లలో కరెంటు స్తంభాలకు ప్రమాదకరంగా వేలాడు తున్న కేబుళ్లను అధికారులు తొలగించే పనిలో పడ్డారు. ఇలా ఉప్పల్, రామాంతాపూర్, చిలకానగర్‌లలో విద్యుత్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.



## నిలిచిపోయిన నెట్ సేవలు

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విద్యుత్ స్తంభాలపై ఉండే కేబుళ్లను కట్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. విద్యుత్ షాక్ వల్ల ఇటీవల పలువురు మరణించారు. బండ్లగూడలో ఇద్దరు, రామంతాపూర్‌లో ఇద్దరు కరెంట్ షాక్‌తో చనిపోయిన నేపథ్యంలో ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. ఈ అంశాలపై రివ్యూ నిర్వహించిన భట్టి.. తక్షణమే కేబుళ్లను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు కేబుళ్లను కట్ చేస్తున్నారు. అధికారుల చర్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. చాలా మంది నెట్ రాక తీవ్ర అవస్థలు పడుతున్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్ చేసే ఉద్యోగులు ఫైర్ అవుతున్నారు. మరోవైపు ప్రభుత్వ తీరుపై నెట్ ప్రొవైడర్ల తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. కేబుల్ కోతల కారణంగా నగరంలోని పెద్ద సంఖ్యలో బ్రాడ్‌బ్యాండ్ కస్టమర్లు ఇంటర్నెట్ కట్‌లతో ఇబ్బందులు పడుతున్నారని సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సమస్యపై ఊంఎ డైరెక్టర్ జనరల్ ఎస్పీ కొచ్చర్ మాట్లాడుతూ.. విద్యుత్ శాఖ కేబుల్స్‌ను విచక్షణారహితంగా కత్తిరించడం వల్ల ప్రజలకు ఇంటర్‌నెట్ అంతరాయం ఏర్పడిందన్నారు. "ఇంటర్నెట్ కేబుళ్లలో కరెంట్ ఉండదు. కరెంట్ షాకులకు కేబుల్ వైర్లకు ఎటువంటి సంబంధం లేదు" అని స్పష్టం చేశారు. విద్యుత్ శాఖ చర్యల వల్ల నిత్యావసర సేవ అయిన ఇంటర్నెట్ కనెక్టివిటీకి తీవ్ర అంతరాయాలు కలుగుతున్నాయని ఆయన అన్నారు. ఈ అంతరాయం వల్ల వర్క్ ఫ్రమ్ హోమ్ చేసుకునే ఉద్యోగులు, ఆన్‌లైన్ విద్యార్థులు, డిజిటల్ సేవలను ఉపయోగించుకునే సంస్థలు తీవ్రంగా నష్టపోతున్నాయి. ముఖ్యంగా ఆన్‌లైన్ తరగతులు, వీడియో కాన్ఫరెన్స్‌లు, సాధారణ డిజిటల్ లావాదేవీలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. సమస్యను పరిష్కరించడానికి, సేవలను వీలైనంత త్వరగా పునరుద్ధరించడానికి ఇంటర్నెట్ సేవల సంస్థలు చురుగ్గా పనిచేస్తున్నాయని ఊంఎ తెలిపింది. తెగిపోయిన కేబుల్‌లను గుర్తించి వాటిని మరమ్మత్తు చేయడానికి సిబ్బంది అహర్నిశలు శ్రమిస్తున్నారు. అయితే విద్యుత్ శాఖ తరచుగా కేబుళ్లను కత్తిరించడం వల్ల మరమ్మత్తులు పూర్తయిన వెంటనే మళ్ళీ అంతరాయాలు ఏర్పడుతున్నాయని ఐఎస్‌పీల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నాపై కక్ష గట్టారు.. ఎమ్మెల్సీ కవిత సంచలన లేఖ

**హైదరాబాద్:** సింగరేణి కార్మికులకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బహిరంగ లేఖ రాశారు. బీఆర్ఎస్ ఆఫీస్‌లో టీబీజీకేఎస్ ఎన్నిక కార్మిక చట్టాలకు విరుద్ధం. రాజకీయ కారణాలతోనే టీబీజీకేఎస్ ఎన్నిక. కొందరు నాపై కుట్రలు చేస్తున్నారు" అంటూ కవిత మండిపడ్డారు. "గతంలో కేసీఆర్‌కు రాసిన లేఖలు లీక్ చేసి కుట్రలు చేశారు. పార్టీ వ్యవహారాలను ప్రశ్నిస్తే నాపై కక్షగట్టారు. కుట్రదారులే నన్ను వివిధ రూపాల్లో వేధిస్తున్నారు" అంటూ కవిత చెప్పుకొచ్చారు. "తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) గౌరవాధ్యక్షురాలిగా పదేళ్ల పాటు మీకు సేవ చేసుకునే అవకాశం నాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నాను. ..ఈ పదేళ్ల కాలంలో టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా ప్రతి కార్మిక కుటుంబంలో ఒక సోదరిగా మీకు సేవలందించాను. టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్‌కు శుభాకాంక్షలు. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పార్టీ ఆఫీస్‌లో ఈ ఎన్నిక నిర్వహించడం సాంకేతికంగా తప్పా, ఒప్పా అనే అంశాలను పక్కన పెడితే రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగినట్టుగా తెలుస్తోంది" అంటూ లేఖలో కవిత పేర్కొన్నారు. కాగా, కవితకు బీఆర్ఎస్ హైకమాండ్ షాకిచ్చిన విషయం తెలిసిందే. టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడి పదవిని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు అప్పగించిన సంగతి తెలిసిందే. ఇన్నాళ్లు ఆ యూనియన్ గౌరవ అధ్యక్షురాలిగా ఉన్న కవితను కాదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై ఎమ్మెల్సీ కవిత



స్పందిస్తూ.. గురువారం ఉదయం సింగరేణి కార్మికులకు బహిరంగ లేఖ రాశారు.

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లు.. విచారణ వాయిదా

-మొదటిపేజీ తరువాయి

ఆర్యామ సుందరం వాదనలు వినిపించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని, నోటీసులు సరైన విధానంలో ఇవ్వలేదని తెలిపారు. నివేదికను కేసీఆర్, హరీశ్‌రావుకు అందించలేదని, కమిషన్ నివేదికపై ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చిందన్న సుందరం పేర్కొన్నారు. రాజకీయంగా నష్టం చేకూర్చేలా నివేదిక రూపొందించారని, సీఎం విలేకరుల సమావేశంలో కమిషన్ నివేదిక వివరాలు వెల్లడించారని.. వెబ్‌సైట్‌లోనూ అప్‌లోడ్ చేశారని.. కేసీఆర్‌కు మాత్రం నివేదిక కాపీలు ఇవ్వలేదని, నివేదిక కాపీలు ఇవ్వాలని ప్రభుత్వానికి లేఖ రాసినా స్పందన లేదన్నారు. కమిషన్ నివేదికపై ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసిందని.. కమిషన్ నివేదిక ఆధారంగా కమిటీ 60 పేజీల నివేదికను రూపొందించినట్లుగా న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. అయితే, అసెంబ్లీలో చర్చించేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని అడ్వకేట్ జనరల్ పేర్కొన్నారు. ఇద్దరు పిటిషనర్లు అసెంబ్లీలో సభ్యులుగా ఉన్నారని ఏజీ పేర్కొనగా.. అలాంటప్పుడు నివేదికను ఎందుకు బయటపెట్టారని హైకోర్టు ప్రశ్నించింది. మీడియా సమావేశంలో ప్రతి విలేకరికి 60 పేజీల నివేదికను ఇచ్చారని కేసీఆర్ తరఫు న్యాయవాది సుందరం సీజే ధర్మాసనానికి తెలిపారు. కోర్టుకు సమర్పించిన నివేదిక కాపీలు సరిగా కనబడడం లేదని సీజే తెలిపారు. స్పష్టంగా కనపడేలా ఉన్న కాపీలు సమర్పిస్తే తర్వాత విచారిస్తామన్నారు. అయితే, ప్రాధాన్యం దృష్ట్యా విచారణ ఇవాళే కొనసాగించాలని కేసీఆర్ తరఫు న్యాయవాది సుందరం హైకోర్టు సీజేకి విజ్ఞప్తి చేశారు. అయితే, ప్రజాధనాన్ని దృష్టిలో ఉంచుకొని జస్టిస్ ఘోష్ కమిషన్‌ను ప్రభుత్వం వేసిందని ఏజీ పేర్కొన్నారు. నివేదికను కేబినెట్ సులభంగా అర్థం చేసుకునేలా 60 పేజీలు రూపొందించారని, 60 పేజీల నివేదిక ఆధారంగా ఘోష్ కమిషన్ నివేదికను కేబినెట్ ఆమోదించిందన్నారు. అసెంబ్లీలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేలా కేబినెట్ నిర్ణయం తీసుకుందని, అసెంబ్లీలో చర్చించే వరకు పిటిషన్‌ను విచారణ చేపట్టొద్దన్న ఏజీ.. కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కావాలని కోరారు. అయితే, సెక్షన్ 8బీ కింద నోటీసులివ్వలేదని పిటిషనర్లు తప్పుపట్టడం చెల్లదన్న ఏజీ.. కమిషన్ నివేదిక అధికారికంగా విడుదల చేశారా? అని హైకోర్టు ప్రశ్నించింది. సెక్షన్ 8బీ కింద కాకుండా ఏ సెక్షన్ కింద నోటీసులు ఇచ్చారని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదిక ప్రస్తుతం ఏ దశలో ఉందని ఏజీని ప్రశ్నించిన ధర్మాసనం ప్రశ్నించింది. అయితే, కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటారా?.. అసెంబ్లీలో ప్రవేశపెట్టి చర్చ తర్వాత చర్యలు తీసుకుంటారా? అని హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వ నిర్ణయం చెప్పేందుకు సమయం కావాలని హైకోర్టును ఏజీ కోరారు. దాంతో కోర్టు విచారణను రేపటికి వాయిదా వేసింది.

## తెలంగాణ ఇచ్చిన పార్టీ థర్డ్ గ్రేడ్ పార్టీనా?



-మొదటిపేజీ తరువాయి

అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎటువంటి పార్టీనో మీ తండ్రి కేసీఆర్‌ను అడిగితే చెబుతారన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ దగ్గర గ్రూఫ్ పోటో దిగింది మర్చిపోయారా? అని మంత్రి కోమటిరెడ్డి నిలదీశారు. 'మా పార్టీ పెట్టిన ఉపరాష్ట్రపతి అభ్యర్థిని దేశం మొత్తం హర్షిస్తుంది. సుదర్శన్ రెడ్డి సుప్రీంకోర్టు జడ్జిగా ఉంటూనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం గళం ఎత్తిన న్యాయ కోవిదుడు. తెలంగాణ బిడ్డ ఉప రాష్ట్రపతి అవ్వడం మీకు ఇష్టం లేదు..మీ తెలంగాణ వాదం పై సందేహాలు తలెత్తుతున్నాయి. తెలంగాణ బిడ్డను వ్యతిరేకించిన మిమ్మల్ని తెలంగాణ ప్రజలు క్షమించరు. లక్షల కోట్ల అవినీతి చేసి ఆ డబ్బు ఉందని కళ్ళు నెత్తికెక్కి కాంగ్రెస్ పై మాట్లాడుతున్నావ్. అహంకారపూరితమైన మాటలు ఇక మాట్లాడకు. దేశం కోసం త్యాగం చేసిన గాంధీ కుటుంబం పై చులకనగా మాట్లాడడం..అమెరికాలో చదివిన మీ విజ్ఞతకు వదిలేస్తున్న. నాడు ప్రపంచలోనే ద బెస్ట్ పిఎం అనిపించుకున్నారు రాజీవ్ గాంధీ. రాజకీయంతో సంబంధం లేకుండా దేశ ఐక్యత కోసం భారత్ జోడో యాత్ర చేశారు రాహుల్ గాంధీ. యూరియా ఎందుకు రావట్లేదో అంత మాత్రం తెలియదా?, కేంద్రం ఇవ్వాల్సింది ఇవ్వకుండా చేస్తుంటే అది మాట్లాడక పోగా.. అజ్ఞానంతో మాట్లాడుతున్నావ్' అని ప్రశ్నించారు.

## ఎరువులు సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్రానిదే: పొన్నం ప్రభాకర్

కరీంనగర్: తెలంగాణ రైతులకు అవసరమైన ఎరువులు సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "రాష్ట్రం



నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా పట్టించుకోవడం లేదు. కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రాతినిథ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నారు. రైతులకు జవాబు చెప్పాల్సిన బాధ్యత బండి సంజయ్‌పై ఉంది. ఎరువుల విషయంలో రైతుల్లో భయాందోళనలు సృష్టించి భారత రాష్ట్ర సమతి నేతలు రాక్షసానందం పొందుతున్నారు. రైతులకు అవసరమైన ఎరువుల్లో 60 శాతం మాత్రమే కేంద్రం నుంచి వచ్చింది. అందువల్లే కొంత ఇబ్బంది కలుగుతోంది. రాష్ట్రం నుంచి ఏదైనా సమస్య వస్తే బాధ్యత వహించడానికి మేం సిద్ధంగా ఉన్నాం" అని పొన్నం ప్రభాకర్ అన్నారు.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపికలో రేవంత్ మార్క్..!

-మొదటిపేజీ తరువాయి

చాటుకున్నారు. ఈ నేపథ్యంలోనే తెలుగు రాష్ట్రాలకు చెందినటువంటి జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుపుకు తెలుగు రాష్ట్రాలకు చెందిన సీఎం చంద్రబాబు, జనసేన ఛీఫ్ పవన్ కల్యాణ్‌తో పాటు కిషన్ రెడ్డి బండి సంజయ్ సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దీంతో ఎన్డీఏ కూటమిలో భాగస్వామిగా ఉన్న టీడీపీని జనసేన చీఫ్ పవన్ కల్యాణ్‌ను ఇరుకున పెట్టినట్లు అయిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి ఎంపిక చేయడంలో కీరోల్ పోషించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఒక నిర్ణయంతో అటు ఏపీ సీఎం, డిప్యూటీ సీఎంలను ఇరుకన పెట్టడంతో పాటు రాజకీయ విమర్శలకు చెక్ పెట్టారని విశ్లేషకులు అంటున్నారు. మరి ఇండియా కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్నటువంటి చంద్రబాబు, పవన్ ఏ విధంగా స్పందిస్తారు..? ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇస్తారా లేదా అన్నది ఆసక్తిగా మారింది.

# అసమాన కలం యోధుడు




పెన్నును గన్నుగా మార్చి, అక్షరాలను బుల్లెట్లుగా ప్రయోగించి, నాటి నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా రాజీలేని రచనలతో నిజాం ప్రభుత్వానికి నిద్దుర పట్టనీయకుండా వణికిం చిన షోయబ్ ఉల్లా ఖాన్ అక్షర వీరుడు. ప్రజల కోసం కలం పట్టి ప్రాణాలను తృణ ప్రాయంగా వదలిన ధీరుడు. పాత్రికేయ వృత్తికే వన్నె తెచ్చిన నిజాయితీ పరుడు. తన రచనలతో తెలంగాణ పాత్రికేయ చరిత్రలో సుస్థిర స్థానం పొందిన కలం యోధుడు. లక్ష్య సాధనలో ప్రాణ త్యాగం చేసిన అమరుడు. నిఖార్సైన వాడి వేడితో కూడిన తన రచనల ద్వారా నిజాం ప్రభుత్వ విధానాలను, రజాకార్ల దుశ్చర్యలను ఎండగట్టిన నిబద్ధత కలిగిన పాత్రికేయుడు. తన స్వేచ్ఛా రచన జీవితానికి చరమగీతం పాడుతుందని తెలిసినా వెనుకంజ వేయని మేరు నగ ధీరుడు. అపూర్వ త్యాగ ధనుడు. షోయబ్ ఉల్లాఖాన్ 1920, అక్టోబరు 17 న ఖమ్మం జిల్లా సుబ్రవేడులో జన్మించాడు. తండ్రి హబీబుల్లా ఖాన్. తల్లి లాయహున్నీసా బేగం. వారి కుటుంబం ఉత్తర ప్రదేశ్ నుంచి నిజాం ప్రాంతానికి వలస వచ్చి ఇక్కడ స్థిరపడింది. షోయబ్ ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి బిఎ, జర్నలిజం డిగ్రీ పూర్తి చేశాడు. బొంబాయిలో ఇంటర్మీడియట్ గ్రేడ్ డ్రాయింగ్ పరీక్ష కూడా ఉత్తీర్ణుడైనాడు. తన కుమారునిలో గాంధీ మహాత్ముని పోలికలున్నాయని భావించి హబీబుల్లాఖాన్... 'షోయబుల్లా గాంధీ' అని ముద్దుగా పిలుచుకునే వాడు. గాంధీ లాగానే షోయబ్ కూడా తాను నమ్మిన మార్గంలో ప్రయాణించడంలో నిబద్ధతను, మొండి తనాన్ని ప్రదర్శించాడు. తెలంగాణ అగ్నిగోళంలా మండుతున్న కాలమది. నిరంకుశ పాలన, దోపిడీ, దౌర్జన్యాలు సాగదంటూ సామా న్యుడు సమరం సాగిస్తున్న సమయమది. అది పత్రికలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్న కాలం. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తా ప్రచురణ చేయడానికి సాహసించని గడ్డుకాలం. ఉస్మానియా యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి, ప్రజాస్వామ్య కాంక్షతో దుర్మార్గ పాలనను ఎదురించే చైతన్యంతో క్యాంపస్ నుండి షోయబుల్లా ఖాన్ బయట కొచ్చాడు. సమ సమాజం కోసం, అణగారిన అమాయక ప్రజల కోసం ఏదో చేయాలన్న తపన బలంగా ఉన్న షోయబ్ జాతీయోద్యమ స్ఫూర్తితో జర్నలిజాన్ని వృత్తిగా ఎంచుకున్నాడు. చిత్తశుద్ధి, అంకిత భావం, నిబద్దత కలిగిన జర్నలిస్ట్ గా జీవితం ప్రారంభించాడు. మొదట షోయబ్ 'తేజ్ 'అనే ఉర్దూ పత్రికలో ఉప సంపాద కుడిగా చేరాడు. నిరంకుశ నిజాం ప్రభుత్వం, ఆయన తాబేదార్లయిన రజాకార్ల దౌర్జన్యాలు, అరాచ కాలను తీవ్ర స్థాయిలో విమర్శిస్తూ వార్తలనే అస్త్రాలను సంధించాడు. ప్రజా సమస్యలపై పాలకులను నిలదీస్తూ ప్రజల్లో చైతన్యం తెచ్చే ప్రయత్నం చేశాడు. చివరకు 'తేజ్' పత్రికను నిషేధించారు. కణకణ మండుతున్న నిప్పుకణికల్లాంటి షోయబుల్లాఖాన్ అక్షరాలకు ప్రచురణ అవకాశం అప్పటికే ముందుముల నర్సింగ రావు నిర్వహణ లోని రయ్యత్ పత్రిక కల్పించింది. ఆయన స్వతంత్ర భావ ప్రకటనలకు ఆ పత్రిక వేదిక అయింది. కొంత కాలానికి నిజాం ప్రభుత్వం 'రయ్యత్' పత్రికను మూసి వేయించింది. నిజాం దౌర్జన్యాన్ని ఎదిరించ డానికి సొంత పత్రిక ఉంటేనే మంచిదను కున్నాడు షోయబుల్లా ఖాన్. మాజీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణా రావు సహాయంతో భార్య, తల్లి నగలను అమ్మి ఇమ్రోజ్ ను స్థాపించాడు. 1947 నవంబర్ 17న మొదటి సంచిక వెలువడింది. బూర్గుల రామకృష్ణారావు ఇంట్లో ఇమ్రోజ్ ఆఫీస్ ఉండేది. ఉర్దూలో ఇమ్రోజ్ అంటే ఈ రోజు. పాలక వర్గాల దౌర్జన్యాలను, దోపిడీని చీల్చి చెండాడాడు. 'ఇమ్రోజ్' దిన పత్రిక తొలి సంచిక 1947 నవంబరు 17 వ తేదీన వెలువ డింది. నిజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్ లో విలీనం చేయాల్సిందేనని ఖరాఖండిగా చెబుతూ సంపాదకీయాలు రాశాడు. విశాల దేశ ప్రయోజనాల దృష్ట్యా విలీనం తప్పనిసరి అని పేర్కొన్నాడు. పదునైన విమర్శనాస్త్రాలు సంధించాడు. ఎక్కడ ఏ మూలన నిజాం ఏలుబడిలో ఆగడాలు చెలరేగుతున్నా, ఎక్కడ ఆర్మీ క్యాంప్స్ ఉన్నా వాటి గురించి నిర్భయంగా రాసేవాడు. హైదరాబాద్ ఇండియాలో విలీనం కావాల్సిందేనని తన రాతలతో స్పష్టం చేసేవాడు. నిజాంకు వ్యతిరేకంగా ఉన్న ముస్లిం విద్యావంతుల అభిప్రాయాలను ప్రచురించే వాడు. నిజాం మొండి తనానికి, రజాకార్ల ఉన్మాదానికి ఎక్కువ బలవుతోంది పేద ముస్లిం కుటుంబాలు, యువకులేనని ఎన్నో సార్లు ఆవేదన చెందాడు. రచనల ద్వారా బహిర్గతం చేశాడు. కమ్యూనిస్టులు, ఆర్యసమాజ్ వారు, విద్యార్థులు, యూత్ లీగ్ ఎవరు పోరాటాలు చేసినా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వార్తలన్నీ ప్రముఖంగా ప్రచురించాడు. హైదరాబాద్ ఇండియాలో విలీనం కావడమనేది షోయబుల్లా ఖాన్ కల. లక్ష్యం. దాని కోసం ఆత్మార్పణ కైనా సిద్ద పడ్డాడు. నడి రోడ్డు మీద ప్రాణాలను బలి పెట్టాడు. రజాకార్ల నాయకుడు ఖాసీం రజ్వీ 1948 ఆగష్టు 19 సభలో షోయబ్ చేతులు నరికి వేస్తామని బహిరంగం గానే హెచ్చరించాడు. 1948 అగష్టు 21న.. కాచిగూడ లోని రైల్వే స్టేషన్ రోడ్ లో ఇమ్రోజ్ ఆఫీసులో పని పూర్తి చేసుకుని అర్ధ రాత్రి బావమరిది ఇస్మాయిల్ ఖాన్ తో కలిసి ఇంటికి బయలు దేరిన షోయబుల్లాను ఒక్కసారిగా పదిమంది దుండగులు చుట్టుముట్టి ఆయన వార్తలు రాసే కుడి అర చేతిని ముష్కరులు నిర్దాక్షిణ్యంగా నరికి వేశారు. అడ్డుకో బోయిన ఇస్మాయిల్ నూ తీవ్రంగా గాయ పరిచి గానీ వదల్లేదు. నెత్తిటి మడుగులో కొట్టుమిట్టాడిన షోయబుల్లాను ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా 1948 ఆగస్టు 22 న తెల్లవారు జామున షోయబ్ తుది శ్వాస విడిచాడు. నిజాం సర్కార్ షోయబ్ అంతిమ యాత్రను నిషేధించింది. అంతిమ యాత్ర పోలీసు బందూకుల మధ్య జరిగింది. గోషామహల్ మాలకుంట శ్మశాన వాటికలో ఆయన ఖననం జరిగింది.

# నిజాం పాలనలో హిందూ పోలీస్ కమిషనర్



పింగళి వెంకట రామారెడ్డి. నేటి తరానికి చెందిన చాలా మందికి ఎక్కువగా అపరిచితమైన పేరు. భాగ్యనగరం చిత్రపటంపై చెరగని సంతకం ఆయనది. నిజాం ప్రభువుకు విశ్వాస పాత్రులై, హైదరాబాద్ నగరంపై తనదయిన ముద్ర వేసుకుని, ప్రజలకు అనేక రంగాలలో సహాయ సహకారాలు అందించి ప్రజా శ్రేయస్సే ఏకైక లక్ష్యంగా, అంకిత భావంతో సేవచేసి అపారమైన ప్రేమాభి మానలను చూరగొన్న ప్రజాబంధువు ఆయన. నిజాం రాజుల ఏడు తరాల రాజ్య పాలనలో హైదరాబాదు నగర పోలీసు కమీషనర్ (కొత్వాల్) పదవికి నియమితులైన ప్రప్రథమ హిందువుగా చరిత్రలో మిగిలి పోయారాయన. వెంకట రామారెడ్డి (ఆగష్టు 22, 1869 – జనవరి 25, 1953) నిజాం పరిపాలనలో పోలీసు ఉన్నతాధికారి. నిజాం ప్రభువు వద్ద తమకు గల పలుకుబడి వల్ల ఎన్నో సంస్థలను స్థాపించారు. ఎన్నింటికో సాయం అందించారు. విద్యా వ్యాప్తికి ఎనలేని కృషి చేశారు. హైదరాబాద్ లో రెడ్డి హాస్టల్ నెలకొల్పారు. ఆయన1869, ఆగష్టు 22 న వనపర్తి జిల్లా కొత్త కొండ మండలం ఒక చిన్న గ్రామంలో జన్మించారు. తల్లిదండ్రులు కేశవరావు, జారమ్మ. ఆయన పుట్టగానే కొద్ది సమయం లోనే తల్లి మరణించగా, తొమ్మిది సంవత్సరాలపాటు రాయణి పేటలో అమ్మమ్మ కిష్టమ్మ చెంత పోషణలో పెరిగారు. చిన్నప్పుడు ఖాన్గీ (ప్రైవేటు) బడిలో భారత, భాగవతాలు చదివారు. తరువాత నాలుగు సంవత్సరాలు వనపర్తి పాఠశాలలో ఉర్దూ, ఫార్సీభాషను చదువు కున్నారు. తరువాత విలియం వాహబ్ దగ్గర కన్నడ, మరాఠీ భాషలు నేర్చుకున్నారు. నజర్ మహమ్మద్ సహాయంతో 1886లో ముదిగ్లు ఠాణాకు అమీను (సబ్ ఇన్స్పెక్టర్)గా నియమితులైనారు. తరువాత నిజాం సొంత ఎస్టేటు వ్యవహారాలలో ప్రత్యేక అధికారిగా కొంత కాలం వ్యవహరించారు. నిజాయితీ, సమర్థత, విధుల నిర్వహణలో చాకచక్యం కారణంగా అనతికాలంలో పదోన్నతి లభించింది. మహబూబ్ నగర్, నిజామాబాద్, కరీంనగర్, గుల్బర్గా, అత్రాఫ్ బల్దా (రంగారెడ్డి) జిల్లాలో పోలీసు అధికారిగా విధులు నిర్వహించారు. ఆ తరువాత ఆయన రాజధాని నగరం హైదరాబాద్‌లో నాయెబ్ కొత్వాల్‌గా నియమితులైనారు. అనంతరం కొత్వాల్ (సిటీ పోలీస్ కమిషనర్) అయ్యారు. వేల్సు యువరాజు హైదరాబాదు వచ్చినప్పుడు గట్టి భద్రతా ఏర్పాట్లుచేసి గుర్తింపు పొందారు. 1933 ఏప్రిల్‌లో పదవీ విరమణ చేశారు. వెంకట రామారెడ్డి ఎన్నో సంస్థలను పోషించారు. శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం వేమనాంధ్ర భాషా నిలయం, బాల సరస్వతి గ్రంథాలయం పురోభివృద్ధికి సహాయం అందించారు. 1946లో జరిగిన 26వ ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ మహాసభకు అధ్యక్షత వహించారు. హైదరాబాదులో రెడ్డి విద్యార్థి వసతి గృహం నెలకొల్పారు. తెలంగాణలో విద్యావ్యాప్తి లోనూ, రాజకీయ చైతన్యం నింపడం లోనూ రెడ్డి హాస్టల్ కీలక పాత్ర పోషించింది. హాస్టల్‌ను ప్రారంభించేందుకు గద్వాల మహారాణి, వనపర్తి రాజా, పింగళి కోదండరాం రెడ్డి, గోపాలు పేట, దోమకొండ రాజా, జటప్రోలు రాజా తదతరుల నుంచి దాదాపు లక్ష రూపాయల వరకు చందాలు పోగు చేశారు. తొలుత నగరంలో అద్దె ఇంట్లో రెడ్డి హాస్టల్‌ను ప్రారంభించారు. తర్వాత 1918లో ప్రస్తుతం అబిడ్స్‌లో ఉన్న రెడ్డి హాస్టల్ సొంత భవనంలోకి మారింది. మాతృభాష పట్ల జరుగుతున్న నిరాదరణను చూడలేక, 26 మే 1943 బుధవారం రెడ్డి హాస్టల్ గ్రంథాలయంలో నాటి ప్రముఖ పండితులు, భాషాభిమానులు, కవులు, రచయితలు సమావేశం నిర్వహించిన ఫలితంగా తెలుగు భాషా సంస్కృతుల ప్రచారం ప్రధాన లక్ష్యంగా ఒక సంస్థను స్థాపించాలని చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. సంస్థకు 'నిజాం రాష్ట్ర ఆంధ్ర సారస్వత పరిషత్తు' అని పేరు పెట్టారు. పరిషత్తు ద్వితీయ మహాసభ ఓరుగల్లులో 1944 డిసెంబర్ 28, 29, 30 తేదీల్లో వైభవంగా జరగగా, ఉదయ రాజు రాజేశ్వరరావు ఆహ్వాన సంఘానికి అధ్యక్షులు కాగా, కాళోజీ నారాయణరావు కార్యదర్శిగా, మహాసభను రాజాబహద్దూర్ వెంకట రామారెడ్డి ప్రారంభించారు. సురవరం ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించారు. 1946 మార్చి 15, 16, 17 తేదీల్లో తృతీయ మహాసభలు జరిగాయి. లోకనంది శంకరనారాయణ రావు సభలకు అధ్యక్షత వహించారు. రాజా బహదూర్ వెంకట రామారెడ్డి సభలను ప్రారంభించారు. నారాయణ గూడ ఆంధ్ర బాలికోన్నత పాఠశాలకు చాలా కాలం అధ్యక్షులుగా పనిచేశారు. ఆంధ్ర విద్యాలయ కార్యవర్గానికి మరణించే వరకు అధ్యక్షులుగా ఉన్నారు. 1926లో "గోలకొండ పత్రిక" స్థాపనకు ముఖ్య కారకులయ్యారు. ఆ కాలంలో ఆయన వలన సహాయం పొందని తెలుగు సంస్థ లేదంటే అతిశయోక్తి కాదు. హరిజనోద్ధరణకు ఏర్పడిన సంఘాలకు, అనాథ బాలల ఆశ్రమాలు, కుష్టు నివారణ సంఘం జంతు హింసా నివారణ సమితి వంటి సంస్థలతో పనిచేసి, వాటికి ఉదారంగా ధన సహాయం చేశారు. ఈ క్రమంలోనే 1933లో రెడ్డి బాలికల హాస్టల్ (నారాయణ గూడ), 1954లో రెడ్డి మహిళా కళాశాల (నారాయణగూడ) లను ప్రారంభించారు. పింగళి సేవలకు గుర్తింపుగా నిజాం రాజు జన్మదినోత్సవం సందర్భంగా 1921లో "రాజా బహద్దూర్" అనే గౌరవం ఇచ్చారు. బ్రిటిష్ ప్రభుత్వం 1931లో ఆయనకు "ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్" గౌరవం ప్రదానం చేశారు. వెంకట రామారెడ్డి కాంస్య విగ్రహం హైదరాబాదులో నారాయణగూడ చౌరస్తాలో ప్రతిష్ఠించారు. వెంకట రామారెడ్డి పేరుతో హైదరాబాద్‌లో ఒక మహిళా కళాశాల స్థాపితమైంది. ఆయన పేరు మీద ట్రస్టును ఏర్పాటుచేసి, ఆ ట్రస్ట్ ద్వారా హైదరాబాద్, సైబరాబాద్ మూడు కమిషనరేట్ల పరిధిలో పనిచేస్తున్న పోలీస్ అధికారులు విధుల్లో ప్రతిభ కనబర్చిన వారికి రాజాబహద్దూర్ వెంకట రామారెడ్డి అవార్డును అందజేస్తున్నారు.పధ్నాలుగు సంవత్సరాలు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా పనిచేసి, గ్రామీణ విద్యార్థుల చదువు కోసం రెడ్డి హాస్టల్ స్థాపించి, ఎందరో తెలుగువారు వెలుగులోకి రావడానికి కారకుడైన మహానుభావుడు కొత్వాల్ వెంకటరామారెడ్డి జనవరి 25 తేదీన 1953 సంవత్సరంలో పరమ పదించారు. లోయర్ ట్యాంక్ బండ్ లోని దోమలగుడ ప్రాంతంలో ఆయన సమాధి ఉంది.

## గడ్డి ముందు పిచికారి చేయించిన మందాపూర్ గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు



**అందోల్,ఆగష్టు21(సూర్య రేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మాందాపూర్ గ్రామంలో భారీగా కురిసిన వర్షాలకు గ్రామంలో పిచ్చిమొక్కలు లేవడంతో గ్రామంలోని ప్రతి గల్లీ గల్లీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కలిసి గడ్డి మందు పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నిరుపేదల పెన్నిధి ప్రజా సేవకుడు గ్రామ అభివృద్ధిలో యువతరంలో చైతన్యాన్ని నింపుతూ మంచి పేరు సంపాదించుకున్న అనిల్ ముదిరాజ్ రాజు ముదిరాజ్ తమ సొంత డబ్బులతో గ్రామంలో గడ్డి మందుతో పిచికారి చేయించారు. వారిని గ్రామ పెద్దలు ఏ ఒక్క చిన్న సమస్య వున్నా వారు చేసిన మంచి గొప్ప పనికి గ్రామస్తులందరూ అభినందించారు.

## జిల్లా వ్యాప్తంగా నేడే పనుల జాతర

మెదక్



పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్వచ్ఛభారత్ మిషన్, గ్రామీణ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపట్టబోయే పనులు ఏకకాలంలో అన్ని గ్రామాలలో ప్రారంభించడం అనే వినూత్న కార్యక్రమంలను ప్రభుత్వం అమలు చేస్తుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు గురువారం ప్రకటనలో తెలిపారు.పనుల జాతరలో భాగంగా తేదీ. 22 న శుక్రవారం నాడు కొత్త పనులను ప్రారంభించడానికి ముఖ్యంగా పశువుల పాకలు, గొర్రెల షెడ్లు, కోళ్ల ఫామ్ షెడ్లు, పొలం బాటలు, గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనాలు, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్లు, సెగ్రిగేషన్ షెడ్లు, గ్రామీణ రహదారులు, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల ద్వారా చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు, శాసన మండల సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, పాల్గొంటా రని, ఇట్టి కార్యక్రమాన్ని విజయ వంతం చేయవలసిందిగా సంబంధించిన ఆయన సూచించారు.

## పేదలకు భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి

వెల్దుర్తి



వెల్దుర్తి మండల కేంద్రంలో గురువారం నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి చేతులమీదుగా అర్హులైన 16 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆరు లక్షల 79 వేల రూపాయల విలువగల చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాల వైద్య చికిత్సల నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి ఆర్థిక భరోసా కల్పిస్తూ, తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం ధర్మారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, నరసింహారెడ్డి, జగ్గశంకర్ గౌడ్, తలారి మల్లేష్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## 24 న జిన్నారం నూతన కోర్టు ప్రారంభం

పటాన్ చెరు




జిన్నారం మండల ప్రజల చిరకాల కోరిక అయిన కోర్టు ప్రారంభం ఈనెల 24వ తేదీ ఆదివారం నాడు ప్రారంభానికి ముహూర్తం ఖరారు అయినట్లు అధికారులు తెలిపారు,ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో జరుగుతున్న ఏర్పాట్లను మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్,న్యాయ వాదులు, స్థానిక నాయకుల తో కలిసి పర్యవేక్షించారు. మండల ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న న్యాయస్థానం ఏర్పాటు కల నెరవేరుతోందని రవీందర్ గౌడ్ తెలిపారు. కోర్టు అందుబాటులోకి వస్తే స్థానిక ప్రజలకు న్యాయం పొందడంలో ఎదురవుతున్న ఇబ్బందులు తగ్గుతాయని, చిన్నచిన్న కేసుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా మండల కేంద్రంలోనే న్యాయం లభిస్తుందని ఆయన అన్నారు. కోర్టు ఏర్పాటుతో జిన్నారం మండలానికి మరో గుర్తింపు లభించబోతోందని, న్యాయవాదులకు కూడా విస్తృత స్థాయిలో అవకాశాలు కలుగుతాయని పలువురు న్యాయవాదులు పేర్కొన్నారు. కోర్టు ఆవరణలో జరుగుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేసి,ఈ నెల 24వ తేదీన జరిగే ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

సూర్య



# మరికల్ పీహెచ్ సీని తనిఖీ చేసిన కలెక్టర్





**నారాయణపేట,ఆగస్టు 21(సూర్యరేఖ)** మరికల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేశారు.ఆస్పత్రిలో ఉన్న మందుల గదికి వెళ్లి నిల్వ ఉన్న వివిధ రకాల మందులను ఆమె పరిశీలించారు.ఎన్ని నెలలకు మందుల సరఫర జరుగుతుందని మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు.ఆస్పత్రి పరిధిలో ఉన్న7 సబ్ సెంటర్లకు మందులను పంపిస్తున్నారా లేదా అని ఆరా తీశారు.మందుల జాబితాను చూశారు.పక్కనే ఉన్న టీకాల గదిలోకి వెళ్ళిఫ్రిజ్ లో నిల్వ ఉంచిన పలు వ్యాక్సిన్లను పరిశీలించారు. గది ముందు వేసిన కాలం చెల్లిన మందులను చూసి వాటిని ఎక్కడ పడితే,అక్కడ ఎలాగని ప్రశ్నించారు.వాటిని ఒక డబ్బాలో ప్యాక్ చేసి బయో వెస్టేజ్ వెహికిల్ లో వేసి పంపించాలని సూచించారు.అనంతరం ఆమె ఆస్పత్రిలోని ల్యాబో రేటరీ,ఇంజెక్షన్/ డ్రెస్సింగ్ రూమ్, ప్రసూతిగది,ఇన్ పేషెంట్ గదులను పరిశీలించారు. ఆస్పత్రిలో నెలకు ఎన్ని ప్రసవాలు జరుగుతాయని, గత నెలలో ఎన్ని జరిగాయని అడిగి తెలుసుకున్నారు. ఇన్ వార్డులో చికిత్స పొందుతున్న ఓ గర్భిణికి సంబంధించిన ఆరోగ్య వివరాల కార్డునుపరిశీలించారు.అనంతరం ఆస్పత్రి బయట నిరుపయోగంగా ఉన్న మరుగు దొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని,రోగుల బంధువుల నిరీక్షణ గది చుట్టూ,అలాగే ఆస్పత్రి ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగింప చేసి పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఎంపీవో పావనికి సూచించారు.

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన..**

మద్వార్ మార్గంలోని శాంతినగర్ కాలనీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీ లించారు.అక్కడున్న రెండు ఇండ్లల్లో ఒక ఇల్లు ఇంకా బేస్ మెంట్ పూర్తి కాకపోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.మరికల్ మండల కేంద్రానికి మంజూరైన 65 ఇండ్లల్లో కేవలం11ఇండ్ల నిర్మాణాలు బేస్ మెంట్ దశలోనే అది అసంపూర్తిగా ఉన్నాయని, ఇలాగైతే కుదరదని,ఇంకా బేస్ మెంట్ మార్కింగ్ కానీ వాటిని రద్దు చేయాలని ఆమె ఆదేశించారు. ఇసుక సమస్య,వర్షాల వల్ల ఇండ్ల నిర్మాణాలు ఆలస్యం అగుతున్నాయని అధికారులు తెలపగా వర్షాలు వారం రోజుల నుంచి కురుస్తున్నాయనీ, అంతకు ముందు ఏం చేశారని ప్రశ్నించారు. ఇసుక సమస్య ఉంటే,అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి సమస్యను పరిష్కరించు కోవాలని ఇప్పుడు ఇసుక సమస్య ఉందని చెప్తే ఎలాగని తహసిల్దార్ రామ్ కోటిని ప్రశ్నించారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని రూ.5 లక్షలతో అమలు చేస్తోందని కానీ మీరు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలాగని అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.జిల్లా లోనే మరికల్ మండలంలో మంజూరైన 251ఇండ్ల నిర్మాణాలలో చివరి స్థానంలో ఉందని వెంటనే ఇండ్ల నిర్మాణాలలో పురోగతి సాధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసరాల పి.పి కిట్లను అందజేసిన దేవర వంశీ..




**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు21(సూర్యరేఖ)** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సర్కిల్ 12ఏ.ఎమ్.హెఫ్.ఓ రవీందర్ ఆధ్వర్యంలో గుడిమల్కపూర్ డివిజన్ గాయత్రినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రాంగణంలో పారిశుద్య కార్మికులకు నిత్యావసరాలతో కూడిన పి.పి కిట్ల పంపిణి కార్యక్రమంలో గురువారం నిర్వహించారు.ఈ కార్యకమానికి ముఖ్యఅతిధిగా భారతీయ జనతా పార్టీ సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ పాల్గొని పారిశుద్య కార్మికులకు నిత్యావసరాలతో కూడిన పి.పి కిట్ల పంపిణి చేశారు.ఈ సందర్భముగా దేవర వంశీ మాట్లాడుతూ...పారిశుద్య కార్మికుల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని పి.పి కిట్ల పంపిణి చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత కళ్యాణ్ సింగ్ కు ఘన నివాళులర్పించిన సతీష్ బాడ్ల



**నాంపల్లి,హైద్రాబాద్, ఆగస్టు21(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ కురువృద్ధుడు,ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కళ్యాణ్ సింగ్ మృతి పట్ల భారతీయ జనతా పార్టీ అనుబంధ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చ మాజీ అధికార ప్రతినిధి సతీష్ బాడ్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జియాగూడలోని ఆయన నివాస కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సతీష్ బాడ్ల మాట్లాడుతూ..బీజేపీకి,దేశానికి ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి దివంగత ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కళ్యాణ్ సింగ్ చేసిన సేవలను స్మరించుకున్నారు.ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కళ్యాణ్ సింగ్ అంత్యక్రియలను బులంద్షహర్ జిల్లా నరోరాలోని రాజ్ఘాట్లో పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారని అన్నారు.

## యూరియా విషయంలో రైతులు ఆందోళన చెందవద్దు..



**నిజాంపేట,ఆగస్టు21(సూర్యరేఖ)** రైతులకు అందించాల్సిన యూరియాను సెప్టెంబర్ నెలలో అందజేస్తామని రైతులు ఎలాంటి ఆందోళన చేయవద్దని మండల తహసిల్దార్ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి,లు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు యూరియా దొరకడం లేదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.యూరియా కొరత ఉందని,అసత్య ప్రచారాలు చేసినట్లయితే చర్యలు తీసుకుంటామన్నారు.రైతులు పంటకు కావలసిన యూరియా మోతాదులో వాడుకోవాలని అంతకు మించి వాడితేతెగులు వచ్చే అవకాశం ఉందన్నారు.రైతులు దళాలను నమ్మిమోసపోద్దన్నారు.రైతులకు యూరియా అందించే విషయంలో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు

## మండలంలోని సమస్యలు పరిష్కరించాలని తాహసిల్దార్ కు వినతిపత్రం అందించిన బిజెపి నాయకులు



**నిజాంపేట,ఆగస్టు21(సూర్యరేఖ)**మండల కేంద్రంలో ప్రభుత్వ పక్క భవనాలను నిర్మించాలని గురువారం బిజెపి మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో తాహసిల్దార్ శ్రీనివాస్,కు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కల్వకుంట నందిగామ,చల్మెడ, గ్రామాలలో నిర్మించినటువంటి డబుల్ బెడ్ రూమ్ లను నిరుపేదలకు అందించాలన్నారు. నార్లపూర్, నందగోకుల్, బచ్చురాజుపల్లి గ్రామాలకు బీటీ రోడ్డు పనులు ప్రారంభించాలని అలాగే కల్వర్టులను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే పలు గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వానికి వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి,మండల జనరల్ సెక్రెటరీ నరేష్ మహంకాళి, ఉపాధ్యక్షులు సిద్ధిరామిరెడ్డి,నరేష్ మడవత్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ గౌడ్,శ్రీనివాస్ ప్రణయ్,జైల్ సింగ్,అజయ్ రామచంద్రం కుమార్, కృష్ణమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం..



**నిజాంపేట,ఆగస్టు21(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన దండు బాల్ రాజు(36) గత కొద్దిరోజులుగా డయాలసిస్ వ్యాధితో బాధపడుతూ బుధవారం రాత్రి మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి,దృష్టికి స్థానిక నాయకులు తీసుకెళ్లగా దయహృదయంతో స్పందించి మృతుని కుటుంబానికి గురువారం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని ఆయన సన్నిహితుల ద్వారా అందించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చల్మేటి నాగరాజు మండల యూత్ అధ్యక్షులు మావురం రాజు,మాజీ ఎంపిటిసిపున్న వెంకట స్వామి,లచ్చపేట రాములుగౌడ్,తాడెం మల్లేశం,పంపరి నగేష్ దేవుని రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క బాధిత కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలి..



**అశోక్ కుమార్ యాదవ్.**

**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు21 (సూర్యరేఖ)** రామంతపూర్ యాదవ సంఘం సభ్యులు విద్యుద్ఘాతకం ఘటన ద్వారా చనిపోయిన ప్రతి ఒక్క బాధిత కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం,కోటి రూపాయల నష్టపరిహారం వెంటనే చెల్లించాలని కార్వాన్ యాదవ సంఘం అద్యక్షులు బోడి అశోక్ కుమార్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భముగా కార్వాన్ తాళ్ళగడ్డ విశ్వేశ్వర్ నగర్ ప్రాంతంలోగల శ్రీకృష్ణభవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో బోడి అశోక్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ... ఆగస్టు 17వ తేదీన రాత్రి రామంతపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన శ్రీకృష్ణాష్టమి శోభాయాత్ర వేడుకల్లో విద్యుత్ షాక్ తో ఆరుగురు మృతి చెందారని హాస్పటల్లో చికిత్స పొందుతున్న వారికి కూడా ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని అన్నారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని,వారి వలన ఇంత మంది ప్రాణాలు పోయాయని,అందుకు బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతి ఒక్క బాధిత కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం,కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని సంభందిత అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఇలాంటి అవాంచనీయ సంఘటనలు జరగడం దురదృష్టకరమని,చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.మరణించిన వారికి కుటుంబాలకు న్యాయం జరగకపోతే,న్యాయం జరిగేదాకా పోరాడుతామని బోడి అశోక్ కుమార్ యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## శ్రీతిరుమల స్వామి ఆలయ ఆవరణలో సిసి రోడ్డు పనులు ప్రారంభం..



**నిజాంపేట,ఆగస్టు21(సూర్యరేఖ)** మండల పరిధిలోని శ్రీతిరుమల నాథస్వామి ఆలయ ఆవరణలో దాతల సహకారంతో సిసి రోడ్డు పనులకు ఆలయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రాంరెడ్డి,సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తిరుమలస్వామి ఆలయ ఇరువైపులా దాతల సహకారంతో సిసి రోడ్డు కొండలలో ప్రారంభించామ న్నారు.సిసి రోడ్డుకు సహకరించిన దాతలకు ఆచిరున స్వామి కృపకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు వెంకట రామ్మోహన్ శర్మ,డైరెక్టర్లు రాజారమేష్,కాకి రాజయ్య,బొమ్మేన మల్లేశం,సంగెపు నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవైష్ణవి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీముద్దం శ్రీనివాస్ గౌడ్ కి డాక్టరేట్..



**రాజేంద్రనగర్,ఆగస్టు 21 (సూర్యరేఖ)** ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవం లో శ్రీవైష్ణవి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీముద్దం శ్రీనివాస్గౌడ్ కి వృక్షశాస్త్ర (బోటనీ) విభాగంలో డాక్టరేట్ (పీహెచ్.డి.) పట్టాను ఇస్రో చైర్మన్ డా.వి. నారాయణన్ చేతుల మీదుగా అందచేయడం జరిగింది.ఇందుకుగాను కళాశాల అధ్యాపకులు సిబ్బంది మరియు విద్యార్థులు వారి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# విబిజేఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతాలు





## ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,ఆగస్టు21(సూర్యరేఖ)** వారాహి సేల్స్ అండ్ విబిజే ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 108 మంది గర్భిణీ స్త్రీలకు మల్లాపూర్ అంబేద్కర్ భవన్‌లో సామూహిక శ్రీమంతాలు నిర్వహించా రు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్,మీర్ పేట్ ఎస్ బికాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్,లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...విబిజెపి ఫౌండేషన్ వారు గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతం జరపడం శు భదాయకమన్నారు.సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో విబీజే ఫౌండేషన్ రాజు,సత్యవతి ప్రసన్న,మణిదీప్,స్పందన అల్వాల్ ప్రాజెక్టు సిడిపిఓ స్వాతి మేడం,సూపర్వైజర్ భాగ్యలక్ష్మి అంగన్వాడి టీచర్లు,ఆయాలు పాల్గొన్నారు.

# మత సామరస్యంతో గణేష్ ఉత్సవాలు జరుపుకుందాం





**బెల్లంపల్లి ఏసిపి రవికుమార్**

**మందమర్రి,ఆగస్టు21(సూర్యరేఖ)** గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో, మత సామరస్యంతో విజయవంతంగా నిర్వహించుకోవాలని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ పిలుపునిచ్చారు. గురువారం మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై హిందూ ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు వివిధ మత పెద్దలతో మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి అధ్యక్షతన శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏసిపి రవికుమార్ హాజరై మాట్లాడుతూ. పండుగలు మన సంస్కృతికి, ఐక్యతకు ప్రతీకలని,వాటిని సహోదర భావంతో జరుపుకోవాలన్నారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీస్ శాఖ పటిష్టమైన నిఘా ఏర్పాటు చేస్తుందని తెలిపారు.మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని,ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. గణేష్ నవరాత్రులలో డీజే సిస్టమ్‌లకు ఎలాంటి అనుమతి లేదని ఆయన పునరుద్ఘాటించారు. సోషల్ మీడియా ద్వారా వ్యాపించే అసత్య ప్రచారాలు ఇతరుల మనోభావాలను దెబ్బతీసే అభ్యంతరకర పోస్టుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అలాంటివి దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించారు.అనంతరం మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ...విగ్రహాల నిమజ్జనం సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ప్రజలు,ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ మత పెద్దలు మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని,శాంతియుత వాతావరణాన్ని కాపాడటానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఉత్సవాలు ప్రశాంతంగా విజయవంతంగా ముగిసేలా అందరూ సహకరించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు.ఈ శాంతి కమిటీ సమావేశంలో పట్టణ ఎస్ఐ శివనీతి రాజశేఖర్,అదనపు ఎస్ఐ శ్రీనివాస్, ఇతర పోలీస్ సిబ్బంది,వివిధ మతాలకు చెందిన మత పెద్దలు,హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు,పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన నిర్మించుకోవాలి





**తమకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరితగతిన నిర్మించుకోవాలి...**

**జిల్లా కలెక్టర్ సిక్తాప ట్నాయక్**

**నారాయణపేట,ఆగస్టు21(సూర్యరేఖ)** గురువారంధన్వాడ మండల కేంద్రంలోని బీసీకాలనీ నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఆమె పరిశీలిం చారు.ఆ కాలనీలో మొత్తం నాలుగు ఇండ్ల నిర్మాణ పనులు కొనసాగుతుండగ కలెక్టర్ మూడు ఇళ్లను చూశారు.ఒక ఇల్లు స్లాబ్ దశలో,మరో ఇల్లు బేస్ మెంట్,ఇంకో ఇల్లు స్లాబ్ పూర్తయింది.స్లాబ్ పూర్తయిన ఇంటిని చూసిన కలెక్టర్ ఆ ఇంటి లబ్ధి దారురాలైన శారదను శాలువాతో సన్మానించారు. ధన్వాడ మండలానికి 500ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అందులో ధన్వాడ మండల కేంద్రానికి 102 ఇండ్లు మంజూరు అయ్యాయని వాటిలో స్లాబ్ పూర్తయిన మొదటి ఇల్లు మీదే అని, ఈసందర్భంగా కలెక్టర్ ఆమెను అభినందించారు. ఇండ్లను దశల వారీగా త్వర త్వరగా నిర్మించుకుంటే డబ్బులు జమ అవుతాయని మండలంలో మిగతా ఇండ్ల నిర్మాణాలను తొందరగా నిర్మించుకునేలా అధికారులు లబ్ధిదారులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.

## మిషన్ భగీరథ పై లీకేజ్ అవస్థలు పడుతున్న గ్రామస్తులు..



**నిజాంపేట,ఆగస్టు21(సూర్యరేఖ)** మిషన్ భగీరథ నీళ్ల పైపు లీకేజీ కావడంతో నిజాంపేట మండలం కల్వకుంట గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారి నీటి బురదతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో ఇష్టానుసారంగా జెసిబితో గుంతలు తీయడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని మిషన్ భగీరథ పైపు లీకేజీ అవుతున్న అధికారులు మాత్రం పట్టించకపోవడం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.ఇకనైనా అధికారులు స్పందించి మిషన్ భగీరథ పైప్ లైన్ పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి..

**నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్**



**ఉప్పల్,ఆగస్టు21(సూర్యరేఖ)**నాచారం డివిజన్ పరిధిలోని అన్నపూర్ణకాలనీలో సుమారు రూ.30 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను డిఈ.బాలకృష్ణ, ఏఈ.వినీత్,లతో కలిసి నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ గురువారం పర్యవేక్షించారు. చాలా కాలంగా పెండింగ్లో ఉన్న అన్నపూర్ణ కాలనీలో రోడ్డు వేయడం వల్ల ఇక్కడ బస్తీ వాసులు కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలని కార్పోరేటర్ అధికారులకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్,దేవులపల్లి యాదగిరి,అశు,కట్ట బుచ్చన్నగౌడ్, రవి,వర్క్ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా వ్యాధి చిన్నారుల కోసం..



**కామారెడ్డి,ఆగస్టు21(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో శుక్రవారం తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మహమ్మద్ అలీ షబ్బీర్ కుమారుడు మహమ్మద్ ఇలియాజ్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు,రక్తదానం చేసిన రక్త దాతలకు హెల్మెట్ ను బహుమతిగా అందజేయడం జరుగుతుందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ... తలసేమియా వ్యాధి చిన్నారుల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయమని, అడగడంతో వెంటనే స్పందించి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన మహమ్మద్ ఇలియాజ్ కి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్,కామారెడ్డి రక్తదాతల సమూహం,రెడ్ క్రాస్ ల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.తలసేమియా వ్యాధి చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం వారి జీవితాంతం అవసరం ఉంటుందని,వారి ప్రాణాలను కాపాడడం కోసం రక్తదాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు గంప ప్రసాద్,ఎర్రం చంద్రశేఖర్ వెంకటరమణ,లు పాల్గొనడం జరిగింది.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**గాయపడ్డ వారిని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే**

**కోటి రూపాయల నగదు,ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి.. బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,ఆగస్టు21(సూర్యరేఖ)** రామంతాపూర్ కరెంట్ షాక్ ఘటనలో ఆరుగురు మృతి చెందిన విషయం తెలిసిందే..ఈ నేపథ్యంలో బాధితులకు న్యాయం చేయాలంటూ వారు కోరడం జరిగింది.గోకుల్ నగర్ లో శ్రీకృష్ణ శోభాయాత్రలో విద్యుత్ షాక్ తో ఐదుగురు మృతి చెందడం బాధాకరమని ఎమ్మెల్యే తెలిపారు. మృతులు రాజేంద్రరెడ్డి వికాస్ శ్రీకృష్ణ శ్రీకాంత్, సురేష్ యాదవ్,ల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు.అలాగే గాయపడ్డ వారిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.వారు కోలుకునే వరకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు. వారికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ భవానినగర్ కాలనీ ప్రధాన రహదారి గుంతలను పూడ్చివేసిన అధికారులు





**మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ చొరవతో**

**ఉప్పల్,ఆగస్టు21(సూర్యరేఖ)** మల్లాపూర్ 5వ డివిజన్ భవానినగర్ కాలనీ ప్రధాన రహదారిలో అనేక ప్రాంతాల్లో గుంతల మయంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను కాలనీవాసులు మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. దారి పొడవున దాదాపు 6,7 చోట్ల గుంతలు పడడంతో రాకపోకులకు తీవ్ర అంతరాయం కలిగింది.ఆసమస్యను సాయికిరణ్గౌడ్ మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన అధికారులు వెంటనే భవానినగర్ కాలనీ రహదారి పై ఏర్పడ్డ గుంతలను పూర్తిచేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ వైస్ ప్రెసిడెంట్ నిర్మల వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం సక్రమంగా జరిగేలా అవసరమైన చర్యలు చేపడతాం







ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో జరిగిన నిమజ్జన ప్రత్యేక సమావేశంలో డిప్యూటీ కమిషనర్ రాజు

**ఉప్పల్,ఆగస్టు21(సూర్యరేఖ)** వినాయక నిమజ్జనం సక్రమంగా జరిగేలా అవసరమైన చర్యలు చేపడతామని ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ జి.రాజు పేర్కొన్నారు.గురువారం ఉప్పల్ సర్కిల్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో ఉప్పల్ నిమజ్జన ప్రత్యేక సమావేశం గణేష్ మండప నిర్వాహకుల తో నిర్వహించారు. సమావేశంలో ఉప్పల్ పోలీస్ స్టేషన్ సిఐ (ఎస్ హెచ్ ఓ)కే.భాస్కర్,మున్సిపల్ ఈఈ.హరిలాల్,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగరాజు అడ్మిన్ ఎస్ఐ మాధవరెడ్డి, విద్యుత్ శాఖ ఏడి ఈ.రవీందర్,ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సౌశల్యరాణి, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల నిబంధనలను ఖచ్చితం గా పాటించాలని తెలిపారు.నిమజ్జనం రోజు పోలీసులకు సహకరిం చాలన్నారు. పరిమితికి మించి డీజే సౌండ్లను పెట్టుకోవద్దని,ఎలాంటి గొడవలకు తావులేకుండా శోభయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని కోరారు.మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు.కేబుల్ వైర్లు,విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పారు.సూచించిన ప్రదేశాల్లో నిమజ్జనం చేయాలని తెలిపారు. భాగ్యనగర్ ఉత్సవ సమితి ప్రతినిధులు గత ఏడాది నిమజ్జనం సమయంలో తలెత్తిన సమస్యలను గుర్తు చేస్తూ అలాంటి సమస్యలు పురావృతం కాకుండా చూడాలని సూచించారు. మంటప నిర్వహకులు డ్రైనేజీ,రోడ్ల గుంతలు,చెట్ల కొమ్మల సమస్యలు విద్యుత్ శానిటేషన్ సమస్యలపై చర్చించగా సంబంధిత అధికారులు మాట్లాడుతూ. విగ్రహాలను ఏర్పాటు చేసే లోపల సమస్యలను పరిష్కరిస్తామని, ప్రధాన రహదారి విగ్రహ నిమజ్జనం రోజు వరకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు.మండప నిర్వాహకులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తే అధికారులు స్పందించకపోతే తనకు నేరుగా ఫోన్ చేసినట్లయితే నేను దగ్గరుండి పనులు పూర్తి చేయిస్తానని డిప్యూటీ కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో రేవెల్లి రాజు గోనే శ్రీకాంత్ ముదిరాజ్, మార్నేని ఫణిందర్ సంఘీ స్వామియాదవ్,రెడ్డిగారి దేవేందర్ రెడ్డి దువ్వల రమేష్,రామరాజు యాదవ్ తెలంగాణ సంపత్ సామల నాగరాజు రాచకొండ శివకుమార్ ఉప్పల్ రామంతపూర్ చిల్కానగర్, హబ్సిగూడ తదితర ప్రాంతాల భాగ్యనగర్ ఉత్సవ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

## వధువు వివాహానికి ఆర్థిక సాయం..



**నిజాంపేట,ఆగస్టు21(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ రఫీక్ కుమార్తె ఆఫ్రిన్ వివాహానికి బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, రూ.5వేల ఆర్థిక సాయం అందించారు.నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న కంఠారెడ్డి,కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు మావురంరాజు,మాజీ వార్డు సభ్యులు తిరుమల్ గౌడ్,లచ్చపేట రాములుగౌడ్, పంపరి నగేష్,సిద్ధిక్,షరీఫ్,తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై మహిళా ఆత్మహత్య..



**రాజేంద్రనగర్,ఆగస్టు21 (సూర్య రేఖ)** కిస్మాత్ పూర్ లో విషాదం నెలకొంది.మద్యానికి బానిసైన ఓ మహిళ..ఆ అలవాటు మానుకో లేక ఎలుకల మందు తాగి ఆత్మ హత్యకు పాల్పడింది. రాజేంద్రన గర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కిస్మత్ పూర్ లో శేఖర్,అరుణ దంపతు లు నివాసం ఉంటున్నారు.అరుణ పువ్వులు అమ్ముతూ వచ్చే డబ్బుల తో రోజు మద్యాన్ని సేవిస్తోంది. తాగుడు అలవాటు మానుకోవాల ని కుటుంబసభ్యులు చాలా ఒత్తిడి తీసుకొచ్చారు. ఈ క్రమంలోనే తీవ్ర మనోవేదనకు గురైన అరుణ బుధవారం రాత్రి మద్యన్ని ఎలుకల మందుతో కలిపి తాగింది.అరుణ అపస్మారక స్థితిలోకి చేరుకోవడంతో భర్త గమనించి ఆసుపత్రికి తరలించాడు.చికిత్స పొందుతూ అరుణ గురువారం ఉదయం గురువారం మృతి చెందింది.

## ఎమ్మెల్యే హరీష్ బాబు దీక్షకు బిజెపి మద్దతు..

ఎమ్మెల్యేను సన్మానించిన ఏమాజి











**బెల్లంపల్లి,ఆగస్టు21(సూర్యరేఖ)** పోడు భూములకు పట్టాలివ్వాలని జిఓ49ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గత నాలుగు రోజులుగా సత్యాగ్రహ దీక్ష చేస్తున్న సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు దీక్షకు బిజెపి ఎమ్మెల్సీ అంజిరెడ్డి,జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ గౌడ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి,బిజెపి బెల్లంపల్లి నియోజకవర్గానికి చెందిన నాయకులు మద్దతు తెలిపారు.గురువారం ఆయన కగజ్నగర్ లో తన ఇంటి వద్ద చేస్తున్న దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు.దీక్ష చేస్తున్న సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబును శాలువాతో సన్మానించారు.దీక్షకు మద్దతు తెలపడానికి వచ్చిన ఎమ్మెల్సీ అంజిరెడ్డిని తాండూరులో కొయ్యల ఏమాజి,బిజెపి నాయకులు స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కొయ్యల ఏమాజి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పేద,గిరిజన రైతులపై అటవీశాఖ అధికారులు దాడులు చేస్తున్నారని అన్నారు.జిఓ49నీ వెంటనే శాశ్వతంగా రద్దు చేయాలని,పోడు భూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి,జిల్లా కార్యదర్శి గోవర్ధన్,అసెంబ్లీ కన్వీనర్ సంతోష్ కుమార్ సీనియర్ నాయకులు అజ్మీరా శ్రీనివాస్,శేషగిరి,చిరంజీవి, శ్రావణ్ కుమార్,భరత్ కుమార్,పుట్ట కుమార్, విజయ్,తదితరులు పాల్గొన్నారు.

# బాంసేఫ్ 12వ మహాసభలను విజయవంతం చేయండి..




**నిజాంపేట,ఆగస్టు21(సూర్యరేఖ)** నిజాంపేట మండల కేంద్రంలో బాంసేఫ్ ప్రచారకులు, బాంసేఫ్ 12వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్స్ కరపత్రాల ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బాంసేఫ్ అధ్యక్షులు నరేందర్ ఆధ్వర్యంలో కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కులాదారిక జనగణన చేస్తామని ప్రకటించిన కులాదారిక జన గణన చేపట్టకపోవడం ద్వారా ఓబిసి ఎస్సి,ఎస్టీ కులాల ప్రజలను మోసం చేస్తున్నాయని వారు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆయన అన్నారు. ఈవీఎంల విషయంలో మౌనాన్ని పాటించడం ద్వారా అవకతవకలు పాల్పడడం బిజెపి కాంగ్రెస్ పార్టీలు ఒకదానిని ఒకటి సహకరించుకుంటున్నాయని ఆయన ఎద్దేవ చేశారు.తాము పుట్టిన సమాజ అభివృద్ధి కొరకు తమ బానిసత్వాన్ని వదిలించుకోవడం తమ ధనాన్ని తమ అజ్ఞానాన్ని తమ సమయాన్ని వెచ్చించిన వారు ధన్యులు అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిడిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్ టిఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్ అంబేడ్కర్ సంఘం అధ్యక్షులు కొత్తల గంగారం భారతీయ యువ మోర్చా కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఇల్లిందల ప్రభాకర్,భారత ముక్తి మోర్చా కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గడ్డం రవి,నర్సింలు నిజాంపేట్ మండల డిబిఎఫ్ ఉపాధ్యక్షులు బ్యాగరి రాజు వడ్డెర సంఘం మైశయ్య,మల్లయ్య,మైనార్టీ నాయకులు సమీర్, సలీం,హైమద్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీభక్తాంజనేయ స్వామి వారి లక్ష తమలపాకుల పూజా కార్యక్రమంలో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్,ఆగస్టు21(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ ఓల్డ్ విలేజ్ లోని శ్రీసీతారామాంజనేయ స్వామి దేవాలయంలో భక్తాంజనేయ స్వామి వారికి నిర్వహించిన లక్ష తమల పాకుల పూజా కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా పనిచేస్తాం



**నారాయణపేట,ఆగస్టు21(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,నర్వ మండలకేంద్రంలోని మహిళా సమైక్య సంఘం ఆధ్వర్యంలో గురువారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగ మహిళా సమైక్య అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో మహిళా సమైక్యలో కొత్త సంఘాల ఏర్పాటు దిశగా ముందుకు తీసుకెళు తున్నమని తెలిపారు.ప్రభుత్వ ప్రోత్సహంతో నాలుగు రకాల సంఘాలు నిర్వహించనున్నారని దివ్యాంగుల వికలాంగుల సంఘం,వృద్ధుల మహిళా సంఘం,కిషోర బాలికల సంఘం,జనరల్ మహిళా సంఘాలుగా ఏర్పాటు చేసుకున్న సంఘాలకు ప్రోత్సహం ద్వారా రెవలింగ్ ఫండ్ రూ.15వేలు వస్తావని తెలుపుతూ గ్రామ సంఘం అధ్యక్షులు వి.వో.ఏ.సిఆర్పిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏపిఎం అంజప్ప,ప్రధాన కార్యదర్శి సంతోష మ్మ,సి.సి. మహదేవప్ప అమృత రాము,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రబోధ సేవా సమితి ఎందుకు జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు

**ఉప్పల్,ఆగస్టు21(సూర్యరేఖ)** హైదరాబాద్ శాఖ ఉప్పల్ ప్రభోద సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకల్లో శ్రీకృష్ణుడుని ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ నెల16 నుంచి శ్రీకృష్ణుని ప్రతిమని ఏర్పాటు చేసి నిత్య పూజలు భగవద్గీత శ్లోక పారాయణం చేశామని నిర్వాహకులు శ్రావణ్ సరితా, గిరిమాజి శ్రీనివాస్ శ్రీలత స్వరూప ఇందుశ్రీర వీంద్రలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటి అధ్యక్షుడు గిరి కుమార్ శశిధర్ ముకుందా మధు విజయ్ పాల్ రెడ్డి కాలనీవాసులు శ్రీకృష్ణని భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి మట్టి వినాయకుని పంపిణీ..

ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు



**ఉప్పల్,ఆగస్టు21(సూర్యరేఖ)** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డికి ప్రతి సంవత్సరం మాదిరిగానే మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో చేయడం జరిగింది.పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుల పంపిణీ చేస్తూ ప్లాస్టిక్ రహీత సమాజాన్ని నిర్మించాలని జూట్ బ్యాగుల వాడకం చేయాలని సహాయ ఫౌండేషన ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి మాజీ అధ్యక్షులు జెట్ట కిషోర్ కుమార్ భాషపల్లి నిరంజన్ చారి,ఏమండ్ల రాంరెడ్డి, న్యూభరత్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కాడిగే శేఖర్, గడ్డం పాపిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్ ఘటనలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ..



**ఉప్పల్,ఆగస్టు21(సూర్యరేఖ)** రామంతపూర్ విద్యుత్ షాక్ ఘటనలో మృతి చెందిన ఐదుగురి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ గురువారం రాత్రి ఉప్పల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం.ఏ.జలీల్ పాషా ఆధ్వర్యంలో శ్రీనగర్ కాలనీలో కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. భాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేకూర్చాలని,కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశము కల్పించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ లీడర్ జలీల్ పాషా,మల్లేష్, ఉదయ్,అజ్మత్ పాషా,జంగారెడ్డి,రాజమల్లు, సందీప్,వెంకటేశ్వర్లు,సంతోష్, చంచులు,ముత్యాల జంగయ్య,వెంకటేష్ అశోక్ రెడ్డి కరుణాకర్ సాయిలు శోభ సువర్ణ వాసవి ఇస్మాయిల్ సతీష్,ఆధ్వయ అరుణ్ నరేష్ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ ఉత్సవ సమితి ఉప్పల్ కో కన్వీనర్ గా పోతగాని గోపాల్ గౌడ్






**ఉప్పల్,ఆగస్టు21(సూర్యరేఖ)** భాగ్యనగర్ గణేష్ ఉత్సవసమితి ఆధ్వర్యంలో నాచారం డివిజన్ పరిధిలో గురువారం జరిగిన సమావేశంలో ఉప్పల్ కో-కన్వీనర్ గా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ని నియమిస్తున్నట్లు భాగ్యనగర్ గణేష్ ఉత్సవసమితి కమిటీ ప్రకటించారు.ఈ సందర్భంగా కో-కన్వీనర్ గా నియమితులైన పోతగాని గోపాల్ గౌడ్ మాట్లాడుతూ...నాపై నమ్మకం ఉంటే నాకు ఈ బాధ్యతను ఇచ్చిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవసమితి కేంద్ర ప్రధాన కార్యదర్శి శశిదర్ రెడ్డి,కేంద్ర కమిటీ కార్యదర్శి బుచ్చిరెడ్డి,పార్లమెంట్ కో-కన్వీనర్ రెవెళ్ల రాజు,ఉప్పల్ అసెంబ్లీ ఉత్సవ సమితి కన్వీనర్ చల్లా ప్రభాకర్,లకు కృతజ్ఞతలు తెలియజేశారు.నాకు ఇచ్చిన భాద్యతను శ్రద్దగా నిర్వహిస్తానని మన హిందూ సంప్రదాయాలను భావితరాలకు అందచేసేవిదంగా పనిచేస్తూ హిందూ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రతి మండపలో సనాతన ధర్మంలో హిందూ సాంప్రదాయలను ప్రతిభింభించేలా మండపాల నిర్వహణ మరియు ఆ గణనాదునికి పూజలు జరిగేలా చూస్తానని పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతి, పారిశుధ్య పనులను పర్యవేక్షించిన ఎంపీడీఓ




**మందమర్రి,ఆగస్టు21(సూర్యరేఖ)** మందమర్రి మండలంలోని అందుగులపేట గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతి పనితీరును ఎంపీడీవో ఎన్.రాజేశ్వర్ గురువారం పరిశీలించారు. గ్రామంలో పారిశుధ్యం పనులను నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి ఇండ్ల నిర్మాణంలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుని, లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు.ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకునేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకుపోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఇండ్ల నిర్మాణాల దశలను బట్టి ప్రభుత్వం బిల్లులు మంజూరు చేసి నిధులను లబ్ధిదారుల ఖాతాల్లో చేస్తుందని తెలిపారు.ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని మేస్త్రీలు కూడా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి అలసత్వాన్ని ప్రదర్శించవద్దని సూచించారు.అలాగే గ్రామ పంచాయతీలో పారిశుధ్యం పనులను పర్యవేక్షించారు.ఎంపీడీఓ వెంట పంచాయతీ కార్యదర్శి,గ్రామపంచాయతీ సిబ్బంది,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉన్నారు.

# విశ్వ బ్రాహ్మణ,విశ్వకర్మ సంఘం అభివృద్ధికి కృషి

**బెల్లంపల్లి మండల విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ సంఘం ఏకగ్రీవ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం..**

**బెల్లంపల్లి,ఆగస్టు21(సూర్యరేఖ)** బెల్లంపల్లి మండల విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ సంఘం ఏకగ్రీవ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సంఘం రాష్ట్ర కార్యదర్శి చోళ్ళేటి కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.ముందుగా కృష్ణమాచార్యులు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమం ప్రారంభించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర మలిదశ తొలి అమరుడు శ్రీకాంతచారిలకు నివాళులు అర్పిస్తూ 2 నిముషాలు మౌనం పాటించారు.కార్యక్రమం సందర్భంగా పట్టణానికి చెందిన చిన్నారులు సాన్విక,శాన్విలు చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది.అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన బెల్లంపల్లి మండల అధ్యక్షులు అక్కేపల్లి సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి జన్నం సత్యనారాయణ,కోశాధికారిగా శ్రీరమోజు శ్రీనివాస్ లు,కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా కృష్ణమాచార్యులు మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.గెలిచిన ప్రతి సభ్యుడు విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అభివృద్ధికి కృషి చేయాలన్నారు.అదే విధంగా అందరు ఐక్యమత్యం ప్రదర్శిస్తూ ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి చేరువయ్యేలా కృషి చేయాలని సూచించారు.

# పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి




**బెల్లంపల్లి రూరల్ సిఐ హనుక్**

**బెల్లంపల్లి,ఆగస్టు21(సూర్యరేఖ)** ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి బెల్లంపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్.హనుక్ సూచించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...భద్రత,బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం తెలంగాణ రాష్ట్ర పోలీసుల వెబ్సైట్లో గణేష్ విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపులకు అనుమతి కోసం తప్పనిసరిగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఆన్లైన్ ద్వారా సేకరించిన సమాచారం కేవలం మండపం నిర్వహణ,భద్రతా ఏర్పాట్ల కొరకు మాత్రమే ఈ సమాచారం ద్వారా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసు శాఖకు సులువుగా ఉంటుంది. పోలీస్ శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేస్తుంది. అనుమతి పొందిన తర్వాతే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు.

**ఆన్లైన్లో దరఖాస్తు చేయు విధానం..**

**అధికారిక లింక్ :**

పైన ఇచ్చిన లింక్ను క్లిక్ చేసి,అందులో ఈ క్రింది వివరాలను పూర్తిగా నమోదు చేయాలని తెలిపారు దరఖాస్తుదారుని వివరాలు విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం పోలీస్ స్టేషన్ పరిధి,విగ్రహం మండపం ఎత్తుకమిటీ సభ్యుల పేర్లు,వారి ఫోన్ నెంబర్లు చిరునామా విగ్రహ ప్రతిష్ట తేదీ నిమజ్జనం చేసే తేదీ సమయం ప్రదేశం నిమజ్జనానికి ఉపయోగించే వాహనం వివరాలు మండప నిర్వాహకులు వాలంటీర్ల పూర్తి వివరాలు తెలియజేయాలని తెలిపారు. మండపాలకు వినియోగించే విద్యుత్ని సంబంధితశాఖ వారి అనుమతితో తీసుకోవాలి అలాగైతే ఇలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా నివారించడానికి వీలవుతుంది. వినాయక విగ్రహాలను తీసుకువచ్చేటప్పుడు అదే విధంగా,నిమజ్జనానికి తీసుకువెళ్తున్నప్పుడు విద్యుత్ తీగలను గమనిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రతీ మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు ప్రభుత్వం నిర్దేశించిన సమయానికే నిమజ్జనం పూర్తి చేయాలని తెలిపారు.

## జ్ఞాపకార్థంగా జిల్లా రెడ్డి సేవాసమితి పేరిట ప్లాట్ రిజిస్ట్రేషన్..

**దాత కుంభం శివకుమార్ రెడ్డి**



**నారాయణపేట,ఆగస్టు21(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా రెడ్డి సేవా సమితి పేరిట కె.శివ కుమార్ రెడ్డి పెద్ద మనసుతో తన బావగారు అయిన ధన్వాడ గ్రామం చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థంగ నారాయణపేట జిల్లా రెడ్డి సేవా సమితి పేరిట 845 చదరపు గజాల ప్లాటు రిజిస్ట్రేషన్ చేయించారు.నారాయణపేట జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు వై.వెంకటరామారెడ్డి,జిల్లా రెడ్డి సేవా సమితి సభ్యుల అందరి తరపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## బెల్లంపల్లి వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలి..

**టేకుల బస్తీ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కు వినతి పత్రం..**



**బెల్లంపల్లి,ఆగస్టు21(సూర్యరేఖ)**బెల్లంపల్లి పట్టణంలోని వర్కింగ్ జర్నలిస్టులు అందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ బెల్లంపల్లి టేకుల బస్తీ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ కి వినతిపత్రం అందజేశారు. ముందుగా సబ్ కలెక్టర్ ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఈ సందర్భంగా జర్నలిస్ట్ లు మాట్లాడుతూ...పట్టణంలో చాలామంది జర్నలిస్టులు పేదరికంలో సొంత ఇళ్లు లేక అద్దె ఇళ్లల్లో ఉంటూ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.అదే విధంగా దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఇతర సమస్యలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని కోరారు.కార్యక్రమంలో బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారుకూరి సదానందం,ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ పాండే,కోశాధికారి కత్తుల నవీన్,కార్యవర్గ సభ్యులు ఎం.భాస్కర్ కే.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్ల కుటుంబానికి రూ.కోటి పరిహారం ఇవ్వాలి..

**టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫరూఖీని ఐఏసీఈయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,మలక్పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా వినతి..**

**రాజేంద్రనగర్,ఆగస్టు21(సూర్యరేఖ)** ఆర్టిజన్ల కుటుంబానికి రూ.కోటి



పరిహారం ఇవ్వాలని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫరూఖీని ఐఈసీఈయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,మలక్పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా అన్నారు.విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడగానే ఫీడర్లపై పనులు చేసే ఆర్టిజన్లు విద్యుత్ షాక్తో ప్రాణాలు కోల్పోతున్నారని ఆయా బాధిత కుటుంబాలను ఆదుకోవడానికి చట్ట ప్రకారంగా అందాల్సిన రూ.కోటిపరిహారం ఇప్పించేలా చర్యలు చేపట్టాలని కోరుతూ బుధవారం టీజీఎస్ పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీని కలిసి మలక్పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల విన్నవించారు.విద్యుత్ షాక్కు ఇటీవల ముసారాంబాగ్ లో అంజద్,ఇదే విధంగా మహిదీపట్నంలో అబ్దుల్ అనే ఆర్టిజన్ కార్మికుడు ఫీడర్పై మరమ్మతులు చేస్తుండగా విద్యుత్ షాక్కు గురై అక్కడికక్కడే మృతిచెందిన విషయాన్ని ఎమ్మెల్యే వివరిస్తూ అతనిపై ఆధారపడిన కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత విద్యుత్ శాఖపై ఉందన్నారు.ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన ఆర్టిజన్ల కుటుంబాలను ఆదుకోవడానికి రూ.కోటి పరిహారం ఇచ్చేందుకు అవకాశమున్నా చట్టంలోని కొన్ని లోపాల కారణంగా కేవలం రూ.25లక్షల నుంచి రూ.30 లక్షల వరకు పరిహారం వచ్చే అవకాశముందన్నారు.ఇందులోని లోపాలను సవరించి రూ.కోటి పరిహారంతో పాటు బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగావకాశం కల్పించాలని ఆయన విన్నవించారు.ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్ అలీఖాన్,కార్యదర్శి నందీశ్వర్,ఉపాధ్యక్షుడు సయ్యద్ కరీముద్దీన్,హైదరాబాద్ దక్షిణ ప్రాంతీయ అధ్యక్షుడు సయ్యద్ సిరాజ్,హెచ్82 యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సాయిలు పాల్గొన్నారు.

## ఆరోగ్య, జీవిత బీమా ప్రీమియంలపై జీఎస్టీ మినహాయింపు ప్రతిపాదన

ఆరోగ్య, జీవిత బీమా ప్రీమియంను జీఎస్టీ నుంచి మినహాయించాలని కేంద్రం ప్రతిపాదించిందని బీహార్ ఉప ముఖ్యమంత్రి, ఇన్సూరెన్స్ కమిటీ కన్వీనర్ సామ్రాట్ చౌదరి బుధవారం తెలిపారు.ప్రస్తుతం ఆరోగ్య, జీవిత బీమా ప్రీమియంలపై 18 శాతం జీఎస్టీ అమలవుతోంది. 13 మంది సభ్యులతో కూడిన మంత్రుల బృందం బుధవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్తో భేటి అనంతరం ఈ విషయాన్ని వెల్లడించారు. జీవిత, ఆరోగ్య బీమాపై మంత్రుల బృందం తన నివేదికను జీఎస్టీ కౌన్సిల్కు సమర్పిస్తుంది. కొన్ని రాష్ట్ర ఆర్థిక మంత్రులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు, ఆందోళనలను కూడా ఈ నివేదికలో చేర్చనున్నట్లు ఆయన చెప్పారు.

# పెద్దలకు వృద్ధాప్యంలో సంరక్షణ ఎంతో అవసరం

**జీవన పరిమాణాన్ని పెంచుదాం.**
**(వరల్డ్ సీనియర్ సిటిజన్స్ డే)**

**నారాయణపేట,ఆగస్టు21 (సూర్యరేఖ)** వృద్ధాప్యములో సంరక్షణ అవసరమైన మన పెద్దలకు మెరుగైన జీవిత పరిస్థితులు అందిచుకుందాం..అనే అంశంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు.న్యాయ సేవా ధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి లీగల్ సర్వీసెస్ సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు లీగల్ సర్వీసెస్ సంస్థ సెక్రటరీ వింధ్యనాయక్ నారాయణపేట జిల్లాకేంద్రంలోని దామరగిద్ద మండలం,బాపనపల్లిలో ప్రపంచ వయో వృద్దులదినోత్సవం(వరల్డ్ సీనియర్ సిటిజన్ డే) సందర్బంగా అవగాహన సదస్సు నిర్వహించారు. చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.వృద్ధుల సంరక్షణ సంక్షేమానికి సంబంధించిన చట్టాలు,పథకాల గురించి అవగాహనకల్పించడం. ముఖ్యంగా" తల్లిదండ్రులు సీనియర్ సిటిజన్ల నిర్వహణ సంక్షేమచట్టం 2007"గురించి వివరించారు.ఈ చట్టం ప్రకారం,పిల్లలు వారసులు తమ తల్లిదండ్రులకు సీనియర్ సిటిజన్లకు ఆర్థిక సహాయం అందించడం,వారి బాగోగులు చూడటం వంటివి వారి చట్ట బద్ధమైన బాధ్యత.. ఈ చట్టం ప్రకారం,పిల్లలు వారసులు తమ తల్లిదండ్రులు సీనియర్ సిటిజన్లకు ఆర్థికంగా శారీరకంగా, మానసికంగా సహాయం




అందించడం వారి చట్టబద్ధమైన బాధ్యత.ఈ చట్టం ద్వారా,వృద్ధులు తమ పిల్లల నుండి లేదా,వారసుల నుండి సరైన సంరక్షణ,మద్దతు పొందే క్కును కలిగి ఉంటారు.వృద్ధులకు అ వసరమైన ఆర్థిక సహాయాన్ని అందించాలి తెలిపారు.వృద్ధులకు వైద్య,ఆరోగ్య సంరక్షణు ఇతర సంక్షేమ సేవలను అందించాలి.సమాజంలో ప్రతి ఒక్కరూ వృద్ధులకు సహాయం చేయాలి..జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదలకు ఉచిత న్యాయాన్ని ప్రజల వద్ద కు పొందవచ్చు అన్నారు.తమ పిల్లలకు చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్ద వారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ,చట్టాలపై ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి,అమలు వంటివి,న్యాయ సలహాల కోసం15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్,చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మిపతి గౌ డ్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్ నాగేశ్వరి, పంచాయత్ సెక్ర టరీ బిందురాణి,రాధాకృష్ణ మహిళా పొదుపు సంగం అధ్యక్షుడు పోలీస్ సిబ్బంది తిమ్మరెడ్డి గోవర్ధన్ పారలీగల్ వాలంటీర్ ఆశప్పు,రూపిక,యాదమ్మ శాంతకుమారి తదితరులు గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

# అన్నదాతలను హరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం...

- యూరియా కోసం రోడెక్కిన అన్నదాతలు..
- రైతుల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తా..
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి...



**కొల్చారం/చిలిపిచేడ్,ఆగస్టు21(సూర్య రేఖ):** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం చిలిపి చేడ్ మండలం చండుర్ ఎక్స్ రోడ్ వద్ద చిలిపిచేడ్,కొల్చారం మండలాల బిఆర్ఎస్ పార్టీ నాయకులతో,రైతులతో కలిసి గురువారం ధర్నా చేపట్టారు.ఈ ధర్నా కార్యక్రమంలో సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన అని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు రైతులను రోడ్లమీద నిలబెట్టిందని విమర్శించారు.నాట్లు పూర్తయి కలుపుల సమయంలో యూరియా దొరకక ప్రజలంతా రాత్రింబవళ్లు ఎరువుల కోసం ఎదురుచూసే పరిస్థితి తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆమె అన్నారు.ఆనాటి రోజులు మళ్లీ తెస్తామని ఎన్నికలకు ముందు చెప్పారో నేడు ఎరువుల దుకాణాల దగ్గర,సొసైటీల దగ్గర తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఎరువుల కోసం రైతులు పట్టా పాస్ బుక్కులు,ఆధార్ కార్డులు ఎలాగైతే లైన్లో పెట్టారో నేడు కూడా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అవే పరిస్థితిలు కనిపిస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రికి ఢిల్లీ వెళ్లే తీరిక దొరుకుతుంది కానీ ఇక్కడ రైతులు ఎరువుల కోసం అరగోస పడుతుంటే కనీసం ఆ శాఖ పైన సమీక్ష సమావేశం పెట్టే తీరిక కూడా లేదా,అసలు ఈ తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ శాఖ మంత్రి ఉన్నాడా అని విమర్శించారు.రైతు ప్రభుత్వం అని గద్దెనెక్కాక రైతులను ముప్పు తిప్పలు పెడుతూ వాళ్ల ఉసురు తింటున్న ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే వస్తాయని,రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన వ్యవసాయం ఎన్నడూ బాగుపడదు కచ్చితంగా రైతుల ఉసురు తగులుతుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో చిలిపిచెడ్ మండలం కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ రెడ్డి పార్టీ నాయకులు లక్ష్మణ్ రాజిరెడ్డి ముకుంద రెడ్డి దుర్గారెడ్డి, యాదగిరి,షఫీ ఉద్దీన్ సాయి దూషణ్ శ్రీకాంత్ రెడ్డి హనుమంతు గంగాధర్ గోపాల్ రెడ్డి సుధాకర్ రామచంద్రారెడ్డి మధుసూదన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి శంకరయ్య నరేందర్ రెడ్డి, కొల్చారం మండలం యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు,మాజీ ఎంపీపీ అధ్యక్షరాలు కోరబోయిన మంజుల ముత్యం గారి సంతోష్ కుమార్ ఏడుపాయల డైరెక్టర్ బాగా రెడ్డి,రంగంపేట సొసైటీ చైర్మన్ అరిగి రమేష్ కుమార్,బొబ్బిలి సందీప్ కుమార్,చిన్న గన్ పూర్ సొసైటీ డైరెక్టర్ పులే బోయిన మల్లేశం వరిగుంతం సొసైటీ చైర్మన్ చిన్నారపు ప్రభాకర్ పైతర ఎల్లేశం చిలిపిచేడ్ కొల్చారం మండలాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు,రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిరూర్ గ్రామ నిరుపేద కుటుంబమైన ముదిరాజ్ మచ్చేందర్ కుటుంబానికి ఆర్థిక సాయం..

**యువకుడు అజింపాటిల్**



**అందోల్,ఆగస్టు21(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం సిరూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన ముదిరాజ్ మచ్చెందర్ కుటుంబానికి సయ్యద్ చాంద్ పాషా పటేల్ కుమారుడు సయ్యద్ అహ్మద్ పాటిల్ ఆర్థిక సాయం చేశారు.రూ.5వేలు ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నాడు.ఒక నిరుపేద కుటుంబమైన మచ్చుందర్ కుటుంబానికి సయ్యద్ చాంద్ పాషా కుమారుడు అజీమ్ ఒక చిన్న వయసులో పెద్ద ఆలోచనతో పదిమందికి నిరుపేదలకు సాయం చేసేది గొప్ప అనే సంకల్పంతో ఆర్థిక సాయం చేశాడు.అజీమ్ అనే యువకుడ్ని మండలంలోని వివిధ యువజన సంఘాలు పెద్దలు చాలామంది ఇంత చిన్న వయసులో అంత పెద్ద మనసు చేసుకొని సాయం చేయడం చాలా గర్వకారణం అని సంతోషం వ్యక్తం చేసే అభినందించారు.

## మత సామరస్యంతో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలి

**బెల్లంపల్లి రూరల్ సీఐ**



**బెల్లంపల్లి,ఆగస్టు21(సూర్య రేఖ)** రానున్న వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో,మత సామరస్యంతో విజయవంతంగా నిర్వహించుకోవాలని బెల్లంపల్లి సీఐ.హనుక్ పిలుపునిచ్చారు.గురువారం తాళ్ళగురిజాల పోలీసుస్టేషన్ పరిధిలో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు వివిధ మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా సీఐ హనుక్ మాట్లాడుతూ.. పండుగలు మన సంస్కృతికి,ఐక్యతకు ప్రతీకలని,వాటిని సహోదర భావంతో జరుపుకోవాలన్నారు.ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసుశాఖ పటిష్టమైన నిఘా ఏర్పాటు చేస్తుందని తెలిపారు.మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని,ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు.గణేష్ నవరాత్రులలో డీజే సిస్టమ్‌లకు ఎలాంటి అనుమతి లేదని ఆయన పునరుద్ఘాటించారు.సోషల్ మీడియా ద్వారా వ్యాపించే అసత్య ప్రచారాలు ఇతరుల మనోభావాలను దెబ్బతీసే అభ్యంతరకర పోస్టుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అలాంటివి దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని,చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించారు.విగ్రహాల నిమజ్జనం సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని,ప్రజలు,ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు.ఈ శాంతి కమిటీ సమావేశంలో తాళ్ళగురిజాల ఎస్ఐ రామకృష్ణ,ఇతర పోలీస్ సిబ్బంది,వివిధ మతాలకు చెందిన మత పెద్దలు,హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు,ప్రముఖులు అధికారులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో బిజెపి నేతల మెమోరాండం సమర్పణ

**రామాయంపేట,ఆగస్టు21(సూర్య రేఖ)** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు రామాయంపేట మండలంలో బిజెపి నాయకులు విస్తృతంగా కార్యక్రమం నిర్వహించారు.మండల అధ్యక్షులు గొల్లపల్లి నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వోకు మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో సానుకూలంగా స్పందించగా సమస్యలు పరిష్కరించని పక్షంలో ప్రజా సమస్యలపై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని బిజెపి నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కేంద్రంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శ్రీనివాస్,కౌన్సిల్ మెంబర్ రాగి రాములు,మాజీ మండల అధ్యక్షులు దయానంద్ రెడ్డి,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బానప్పగారి సుధాకర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి దిలీప్ కుమార్,మండల ఉపాధ్యక్షులు వడ్ల శ్యామ్,లక్ష్మణ్,కిసాన్ మోర్చా మండల



అధ్యక్షులు సంగయ్య,ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు శివలాల్ నాయక్ బీజేవైఎం అధ్యక్షులు శేఖర్,బూత్ అధ్యక్షులు మైలారం శ్యామల,నరేష్ నాయక్ రావుల బాలరాజ్,ఏసు రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కార్యకర్తలు కాసుల స్వామి,భాను బాబు రజనీకాంత్ చందు ప్రదీప్ ఆశయ రాజయ్య దుబ్బయ్య దిలీప్ హరీష్,సాయి ప్రశాంత్ సిద్ధిరాములు ఆంజనేయులు,స్వామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.



సూర్య



# ప్రజల సమస్యల పరిష్కారంలో బీఆర్ఎస్ పార్టీ ముందు చూపుతో పనిచేస్తుంది







**పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ**

**మణికొండ,ఆగస్టు21(సూర్యరేఖ)** ప్రజల సమస్యల పరిష్కారంలో బీఆర్ఎస్ పార్టీ ముందుచూపుతో పని చేస్తుందని పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ అన్నారు.భారత రాష్ట సమితి పార్టీ మణికొండ స్థానిక నాయకులు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు.ఈ సందర్భంగా పుప్పాలగూడ పరిధిలో నిర్మితమవు తున్న బహుళ అంతస్తు సముదాయాలు అయిన అపర్ణ జినాన్,సాస్ ఐవా మధ్య గుండా ప్రవహించే బుల్కాపూర్ నాలాను పరిశీలించారు. అందులో భాగంగా బుల్కాపూర్ నాలాపై కొన్నిచోట్ల సహజ ప్రవాహానికి అడ్డుగా చిన్నపాటి పైపులు వేసి తాత్కాలిక రోడ్లు నిర్మించడం మురుగునీటి వ్యవస్థను సరి దిద్దకుండా అపర్ణ జినాన్ ప్రక్కగా మురుగు నీటిని హాల్ మార్క్ విసినియా దగ్గర ఉన్న గండిపేట్ హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ వారి పైప్లైన్ మీదుగా తాత్కాలిక మురుగు పారుదల ఏర్పాటు చేయడం జరిగింది,దీని కారణంగా రాబోయే కాలంలో అటు ముష్కిం చెరువు కలుషితం అవడం ఇటు స్థానికులకు మురుగు నీటి కారణంగా పలు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉన్నది మంచినీటి పైపు లైనుపై మురుగు నీరు ప్రవహిస్తున్న కారణంగా రాబోయే కాలంలో హైదరాబాదుకు సరఫరా అవుతున్న మంచి నీరు కలుషితమయ్యే ప్రమాదం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం నిర్మితమవుతున్న బహుళ అంతస్తుల సముదాయాల గుండా ప్రవహించే బుల్కాపూర్ నాలాను పూర్తిస్థాయిలో పునరుద్ధరించి సహజంగా ప్రవహించే నీటి అడ్డు కట్టలను తొలగించాలి బహుళ అంతస్తు సముదాయాలు కొరకు నిర్మించిన రెడీ మిక్స్ ప్లాంట్లు కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటించని కారణంగా వాయు కాలుష్యం పెరగడంతో పాటు ప్రక్కనే ఉన్న నీటి వనరులపై కాలుష్య ప్రభావం చూపుతుంది అందుకు సంబంధించి మణికొండ మున్సిపాలిటీ అధికారులు హెచ్ఎండిఏ హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ హైడ్రా కాలుష్య నియంత్రణ మండలి,ఇరిగేషన్ శాఖ వారు సంయుక్తంగా బుల్కాపూర్ నాలాను పరిశీలించి తక్షణమే నాలాను పునరుద్ధించే కార్యక్రమం చేపట్టాలని పర్యావరణాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. లేని యెడల పార్టీ తరపున పోరాడి సమస్యలను పరిష్కారం అయ్యేలా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారం ధూళిపాళ,గుట్టమీది నరేందర్,బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి,అందె లక్ష్మణ్ రావు సంతోష్ యాలల కిరణ్,ఆరీఫ్ మొహమ్మద్ రాజేంద్రప్రసాద్,దస్తగిర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలలో మునిగిన ప్రజలను పట్టించుకోని అధికారులు









**స్థానికంగా మండల అధికారులు వర్షంతో నష్టపోయిన ప్రజల నిర్లక్ష్యం**
**ప్రభుత్వం కూడా నిర్లక్ష్య వైఖరి**
**సమస్యలపై బిజెపి అలుపెరుగని పోరాటం చేస్తుంది**
**రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు రాగి రాములు రామాయంపేట.**

**రామాయంపేట,ఆగస్టు21(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు రామాయంపేట మండలంలో బిజెపి నాయకులు విస్తృతంగా కార్యక్రమం నిర్వహించారు.మండల అధ్యక్షులు గొల్లపల్లి నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల కు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రజనీ కుమార్ కు మెమోరండం అందించారు.బిజెపి నాయకులు కార్యకర్తలు వర్షభావ పరిస్థితుల పట్ల ప్రభుత్వం మండలాధికారులు అనుసరిస్తున్న వైఖరిపై పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా రాగిరాములు మాట్లాడుతూ..మండలాధికారులు ఇల్లు కోల్పోయి ఆహారం కొరత పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు.మండల ఎమ్మార్వో పూర్తిగా వర్షాభావ పరిస్థితులపై చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏ మాత్రం చర్యలు తీసుకోకుండా రైతులకు యూరియా అందించడంలో కూడా పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు.ఈ కార్యక్రమంలో జిడ్డా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శ్రీనివాస్,కౌన్సిల్ నెంబర్ రాగి రాములు,మాజీ మండల అధ్యక్షులు దయానంద రెడ్డి,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బానప్ప గారి సుధాకర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి దిలీప్ కుమార్,మండల ఉపాధ్యక్షులు వడ్ల శ్యామ్ లక్ష్మణ్ కిషన్ మోర్చా మండల అధ్యక్షులు సంగయ్య,ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడు శివలాల్ నాయక్, బీజేవైఎం అధ్యక్షులు శేఖర్ బూతు అధ్యక్షులు మైలారం శ్యామల,నరేష్ నాయక్,రావుల బాలరాజ్,ఏసు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నానో యూరియా వైపు మొగ్గు చూపాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..**

**రామాయంపేట,ఆగస్టు21(సూర్య రేఖ)** రామాయంపేట మండలం తొనిగండ్ల గ్రామంలో ఆంజనేయులు అనే రైతు పొలాన్ని సందర్శించి నానో యురియా వినియోగాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు నానో యూరియాపై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నానో యూరియా సాంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయంగా ఒక బస్తా యూరియా 500 మిల్లీలీటర్ల నానో యూరియాకు సమానమన్నారు.దీని వాడకం వల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవచ్చు ఒక 45 కేజీల యూరియా బస్తాను సుదూర ప్రాంతంలో రవాణా సౌకర్యం లేని పొలాలకు తరలించడం కష్టం కానీ 500 మిల్లీలీటర్ల రూపంలో ఉన్న



నానో యూరియా బాటిల్ ను సులువుగా పొలంకు తీసుకువెళ్లి పిచికారి చేసుకునే అవకాశం ఉందన్నారు.సాంప్రదాయ యూరియా పంటలకు వేసినప్పుడు కేవలం 30 శాతం మాత్రమే మొక్కలు తీసుకునే అవకాశం ఉంది.తద్వారా రైతులు అధిక మోతాదులో యూరియాను వాడడం వల్ల చీడ పీడలు పెరిగి పెట్టుబడి ఖర్చులు పెరిగే అవకాశం ఉందన్నారు.ఈ నానో యూరియాలో పిచికారి చేయడం వల్ల 80% ఎరువులు మొక్కలకు నేరుగా అందే అవకాశం ఉందన్నారు. పంటలలో దిగుబడి 8 శాతం పెరిగే అవకాశం ఉంది.కావున రైతులు నూతన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించినటువంటి నానో యూరియాను వాడాల్సిందిగా,ఈ నానో యూరియా వాడకంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్,ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ,వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ప్రవీణ్,శ్రీనివాస్,సందీప్,ఇతర అధికారులు,రైతులు పాల్గొన్నారు.

## విద్యారంగ అభివృద్ధితో పాటు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు...

**- బీసీ సంక్షేమ అధికారి జగదీష్**



**మెదక్/కొల్చారం,ఆగస్టు21(సూర్య రేఖ):** ప్రభుత్వ పాఠశాలల ద్వారా విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని బీసీ సంక్షేమ అధికారి జగదీష్ అన్నారు.గురువారం మెదక్ జిల్లా కేంద్రంలో బీసీ బాలికల వసతి గృహాన్ని బీసీ సంక్షేమ అధికారి జగదీష్ ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భనలో సందర్శించి విద్యార్థినిలకు అందిస్తున్న ఆహారం నాణ్యత త్రాగునీరు తరగతి గదులు,వంటశాల,రిజిస్టర్లు,పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వసతి గృహాల్లో విద్యార్థినిలకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.

## ప్రజలందరూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి..

**కలెక్టర్ రాహుల్ రాజ్..**



**రామాయంపేట,ఆగస్టు21(సూర్య రేఖ)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో గురువారం రోజు 7 వ వార్డులో కలెక్టర్ పర్యటించి ప్రజలందరూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు.మున్సిపాలిటీ పరిధిలో 7 వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా పరిసరాలను పరిశీలించారు.అనంతరం ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ..జిల్లాలో గత వారం రోజులుగా భారీ వర్షాలు పడ్డాయని,వర్షాలు తగ్గుముఖం పట్టడంతో పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించామన్నారు.మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా వంటి వ్యాధులు దరిచేరకుండా ఉండాలంటే ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని,కాచి చల్లార్చిన నీటితో బాటు,వేడి వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని ప్రజలందరూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలిస్తూ వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ఇండ్ల నిర్మాణ పనులు వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ చేనేత కార్మికులకు సన్మానం..



**రాజేంద్రనగర్,ఆగస్టు21(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ ఆదర్శ కాలనీలో తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాళ్లకటి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదర్శ చేనేత సహకార సంఘం అధ్యక్షులు పున్న కృష్ణయ్య అధ్యక్షతన 30 మంది చేనేత కార్మికులకు శాలువాలతో ఘన సన్మానం నిర్వహించారు.అధ్యక్షులు పున్న కృష్ణయ్య తెలంగాణ పద్మశాలి ప్రతినిధులకు,అతిధులకు ఘనంగా శాలువాతో సత్కారం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వాళ్లకటి రాజ్ కుమార్ మాట్లాడుతూ..చేనేత కార్మికులు ఎన్నో కష్టాలు పడుతూ తమ జీవితాన్ని గడుపుతున్నారని,వారికి సరైన న్యాయం జరగేలా కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా చేనేత కార్మికులకు పెన్షన్ విషయంలో న్యాయం జరిగేలా నా వంతు సహాయం అందిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా ఏర్వ సత్యనారాయణ పద్మశాలి ప్రతినిధి ఏర్వ సత్యనారాయణ మాట్లాడుతూ.. చేనేత కార్మికులు ఎంతో కష్టపడి సమాజానికి సేవ చేస్తున్నారు.వారి శ్రమకు సరైన గుర్తింపు రావాలని,ఈ సన్మానం వారిలో నూతనోత్సాహం కలిగిస్తుందన్నారు.భవిష్యత్తులో చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి మా పద్మశాలి సంఘం కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీఆర్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమాల శంకర్,జనరల్ సెక్రెటరీ కార్యాలయం వడిచెర్ల మారుతి,జాయింట్ సెక్రెటరీ జోగి సూర్య ప్రకాష్ సెక్రెటరీలు ధ్రువ కుమార్,శ్రీనివాస్,పద్మ శాలి ప్రతినిధులు మసున వెంకటేష్, గంజి వెంకటేష్,దొంత రాజు,బొల్ల నరేందర్,కొంపల్లి జగదీష్ మునిగాపాటి వెంకటేష్,శిరిసిల్ల నారాయణ,యేదిరే వెంకటేష్,ఏర్వ కుమారస్వామి,దస బాలరాజ్,సంగ్గి శెట్టి లక్ష్మణ్,మహేష్ అదేట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి..



నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న సినిమా గుర్రం పాపిరెడ్డి. ఈ చిత్రాన్ని డా. సంధ్య గోలీ సమర్పణలో ప్రొడ్యూసర్స్ వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మిస్తున్నారు. డార్క్ కామెడీ కథ తో ఇప్పటి వరకు మనం తెరపై చూడని కాన్సెప్ట్‌తో దర్శకుడు మురళీ మనోహర్ రూపొందిస్తున్నారు. త్వరలో 'గుర్రం పాపిరెడ్డి' సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. ఈ సినిమా నుంచి 'ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఈ పాటకు సురేష్ గంగుల క్యాచీ లిరిక్స్ అందించగా, లక్ష్మి మేఘన, ఎంసీ చేతన్ ఎనర్జిటిక్ గా పాడారు. కృష్ణ సౌరభ్ ఆకట్టుకునే ట్యూన్ తో కంపోజ్ చేశారు. 'ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి, ఏరు దాటివేయ్, ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి, ఓ రూటు వేయ్ గుర్రం పాపిరెడ్డి, ఏక్ మార్ 1234 తుక్కడ, నింగినుంచి ఊడిపడ్డ వాడు ఎవ్వడు ఇక్కడ, మంకీ నుంచి వచ్చిన వాళ్లే కదా అందరు ఇక్కడ, నీరసించి నీరుగారి ఉండిపోకు ఎక్కడ..' అంటూ మంచి బీట్‌తో పాటు ర్యాప్ స్టైల్లో సాగుతుంది ఈ పాట.

# రామ్ కొత్త సినిమా.. రిలీజ్ డేట్ ఎప్పుడంటే?

స్కంద, డబుల్ ఇస్మార్ట్ సినిమాలతో డిజాస్టర్స్ ఎదుర్కొన్న హీరో రామ్.. మాస్ పక్కనబెట్టేశాడు. క్లాస్ సినిమా చేశాడు. అదే 'ఆంధ్ర కింగ్ తాలుకా'. ట్రెండింగ్ బ్యూటీ భాగ్యశ్రీ హీరోయిన్. ఇదివరకే ఓ మెలోడీ పాట రాగా దానికి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలోనే ఇప్పుడు రిలీజ్ తేదీని ప్రకటించారు. ఈ ఏడాది ఇప్పటికే చాలావరకు సినిమాలన్నీ రిలీజ్ డేట్స్ ఫిక్స్ చేసేసుకున్నాయి. వచ్చే రెండు నెలల్లో రవితేజ 'మాస్ జాతర', తేజ సజ్జా 'మిరాయ్', అనుష్క 'ఘాటీ', పవన్ కల్యాణ్ 'ఓజీ', రిషభ్ శెట్టి 'కాంతార' తదితర చిత్రాలు రాబోతున్నాయి. డిసెంబరులో 'రాజాసాబ్' లైనులో ఉంది. దీంతో కొత్త సినిమాలొచ్చినా సరే అన్ సీజన్‌లోనే రావాల్సి ఉంటుంది. ఇప్పుడు రామ్ చిత్రం కూడా నవంబర్ 28న షెడ్యూల్ చేశారు. ఈ మేరకు అధికారికంగా ప్రకటించారు. అయితే 'ఆంధ్ర కింగ్ తాలుకా' సినిమాకు చిన్న ప్రాబ్లమ్ ఉంది. ఇదొచ్చిన వారానికి 'రాజాసాబ్' రిలీజ్ కానుంది. ఒకవేళ ఇది సంక్రాంతికి వాయిదా పడినా, అదే తేదీకి 'అఖండ 2' రావొచ్చని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఒకవేళ ఈ రెండింటిలో ఏది రిలీజైనా సరే రామ్ చిత్రానికి కలెక్షన్స్ పరంగా ఇబ్బంది ఉండొచ్చు. 'ఆంధ్ర కింగ్ తాలుకా' చిత్రం హీరోలని అభిమానించే ఫ్యాన్ బయోపిక్ అని చెప్పారు. ఇందులో భాగ్య శ్రీ హీరోయిన్. అయితే ఈ సినిమా చేస్తున్నప్పుడే రామ్-భాగ్యశ్రీ ప్రేమలో పడ్డారని, ప్రస్తుతం డేటింగ్ కూడా చేస్తున్నారని రూమర్స్ వినిపిస్తున్నాయి. మరి ఇది ఎంతవరకు నిజమో తెలియాల్సి ఉంది.







# ఓటీటీలో కాజోల్ హార్రర్ థ్రిల్లర్ మా డిజిటల్ డెబ్యూ..

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న టాలెంటెడ్ హీరోయిన్ల జాబితాలో ఫస్ట్ ప్లేస్‌లో ఉంటుంది బాలీవుడ్ భామ కాజోల్ ఈ ఏడాది జూన్‌లో మైథలాజికల్ హార్రర్ థ్రిల్లర్ మా సినిమాతో థియేటర్లలోకి వచ్చింది కాజోల్. అజయ్ దేవ్‌గన్ నిర్మించిన ఈ చిత్రానికి బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ రివ్యూస్ వచ్చాయి. విశాల్ ఫురియా డైరెక్ట్ చేసిన ఈ చిత్రం సైతాన్ యూనివర్స్‌లో వచ్చిన మా ప్రాజెక్ట్ బాక్సాఫీస్ వద్ద రూ.51.64 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. థియాట్రికల్ రన్ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఇక ఓటీటీలో తన లక్‌ను పరీక్షించుకునేందుకు ఆగస్టు 22న (నేడు) డిజిటల్ ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతున్నట్లు ఓటీటీ ప్లాట్‌ఫాం అధికారికంగా ప్రకటించింది. అయితే నెట్‌ఫ్లిక్స్‌లో మా డబ్బింగ్ వెర్షన్లు ఎప్పటినుంచి అందుబాటులోకి వస్తాయనేది తెలియాల్సి ఉంది. మరి నెట్‌ఫ్లిక్స్‌లో హార్రర్ థ్రిల్లర్‌కు ప్రేక్షకులు ఎలా స్పందిస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఈ మూవీలో రోనిత్ రాయ్, ఇంద్రనీల్ సేన్ గుప్తా, ఖేరిన్ శర్మ, జితన్ గులాటి, జితేంద్ర కుమార్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని దేవ్‌గన్ ఫిలిమ్స్, జియో స్టూడియోస్, పనోరమ స్టూడియోస్ బ్యానర్లపై అజయ్ దేవ్‌గన్, జ్యోతి దేశ్ పాండే, కుమార్ మంగత్ పాఠక్ సంయుక్తంగా తెరకెక్కించారు.

# 'కన్యా కుమారి' మంచి సినిమా అవుతుంది



ప్రముఖ నటి మధు శాలిని సమర్పకురాలిగా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్ పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రం ఆగస్టు 27న వి నాయక చవితి సందర్భంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్, ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ "టీజర్ చాలా బాగుంది. శ్రీచరణ్, గీత్ చక్కగా నటించారు. క్యారెక్టర్స్‌లో ఒదిగిపోయారు. కచ్చితంగా ఇది చాలా మంచి సినిమా అవుతుందని నమ్మకం కలిగింది"అని అన్నారు. మూవీ సమర్పకురాలు మధు శాలిని మాట్లాడుతూ "సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. శ్రీ చరణ్, గీత్ వాళ్ళిద్దరు కూడా అక్కడే పుట్టి పెరిగినట్టు నటించారు. బన్నీ వాసు సపోర్ట్‌తో ఈ సినిమాని రిలీజ్ చేస్తున్నాము. సృజన్ అద్భుతమైన సినిమాని మన ముందుకు తీసుకొచ్చారు. తప్పకుండా ఈ సినిమాని థియేటర్స్ లో చూసి ఆస్వాదించాలని కోరుకుంటున్నాను"అని తెలిపారు. డైరెక్టర్ సృజన్ మాట్లాడుతూ "సినిమాలో పాత్రలన్నీ కూడా రియల్ లైఫ్ నుంచి వచ్చినవే. ఈ సినిమాలో చాలా మంచి డ్రామా ఉంది"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శశి కుమార్ తిక్క, హీరోయిన్ గీత్ సైని, శ్రీ చరణ్ పాల్గొన్నారు.


# 'కన్యా కుమారి' మంచి సినిమా అవుతుంది



ప్రముఖ నటి మధు శాలిని సమర్పకురాలిగా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్ పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రం ఆగస్టు 27న వి నాయక చవితి సందర్భంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్, ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ "టీజర్ చాలా బాగుంది. శ్రీచరణ్, గీత్ చక్కగా నటించారు. క్యారెక్టర్స్‌లో ఒదిగిపోయారు. కచ్చితంగా ఇది చాలా మంచి సినిమా అవుతుందని నమ్మకం కలిగింది"అని అన్నారు. మూవీ సమర్పకురాలు మధు శాలిని మాట్లాడుతూ "సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. శ్రీ చరణ్, గీత్ వాళ్ళిద్దరు కూడా అక్కడే పుట్టి పెరిగినట్టు నటించారు. బన్నీ వాసు సపోర్ట్‌తో ఈ సినిమాని రిలీజ్ చేస్తున్నాము. సృజన్ అద్భుతమైన సినిమాని మన ముందుకు తీసుకొచ్చారు. తప్పకుండా ఈ సినిమాని థియేటర్స్ లో చూసి ఆస్వాదించాలని కోరుకుంటున్నాను"అని తెలిపారు. డైరెక్టర్ సృజన్ మాట్లాడుతూ "సినిమాలో పాత్రలన్నీ కూడా రియల్ లైఫ్ నుంచి వచ్చినవే. ఈ సినిమాలో చాలా మంచి డ్రామా ఉంది"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శశి కుమార్ తిక్క, హీరోయిన్ గీత్ సైని, శ్రీ చరణ్ పాల్గొన్నారు.


Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,